RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 10 శనివారం 16 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ఫామ్‌హౌస్‌కు చేరుకున్న కవిత



- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్.. పార్టీ కీలక నేతలతో శనివారం ఎర్రవల్లిలోని సమావేశం కావాలని నిర్ణయించారు.
- అలాంటి వేళ.. ఆ పార్టీ ఎమ్మెల్సీ, కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు.

సిద్ధిపేట, ఆగస్టు 15: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ను కలుసుకున్నారు.

- మిగతా 2 లో

## ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం

- కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందన్న సీఎం రేవంత్ రెడ్డి
- బీసీ బిల్లులను త్వరగా ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వానికి గోల్కొండ కోటపై నుంచి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడి



హైదరాబాద్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే నిర్ణయాలతో తెలంగాణను ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామన్న సీఎం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని పేర్కొన్నారు. 1947 ఆగస్టు 15న మాజీ ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందని, దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం అని గుర్తు చేశారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేడు ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామని, ఆనాడు పెద్దలు వేసిన పునాదులతోనే

- మిగతా 2 లో

## ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు



- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి డేట్ ఫిక్స్
- పూర్తయిన ఇళ్లను ప్రారంభించనున్న సీఎం రేవంత్
- నియోజకవర్గాల్లో కార్యక్రమం ప్రారంభించనున్న ఎమ్మెల్యేలు

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల ప్రారం భోత్సవాలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. నిర్మాణాలు పూర్తైన ఇళ్లలో ఈ నెలఖారులోగా లబ్ధిదారులకు ప్రవేశాలు చేసేలా గృహనిర్మాణ శాఖ సన్నాహాలు చేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుకొండ మండలం బెండలపాడులో 21వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ప్రారం భోత్సరాలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సమాచారం. అనంతరం మిగిలిన చోట్ల స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు పూర్తయిన ఇళ్లను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతా పూర్తి చేయడానికి అధికారుల ప్రయత్నాలు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 44 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 4వేల ఇళ్ల పనులు

- మిగతా 2 లో

## శ్రీకృష్ణుడి స్ఫూర్తితో సుదర్శన్ చక్ర.


- దేశీయ సాంకేతికతతో వచ్చే పదేళ్లలో మిషన్ సుదర్శన్ చక్రను అభివృద్ధి చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు.
- నిఘా, సైబర్ ప్రొటెక్షన్‌తో ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉంటాడని భావిస్తున్నట్టు చెప్పారు.



న్యూఢిల్లీ: భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా మిషన్ 'సుదర్శన్ చక్ర' ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. దేశీయ సాంకేతికతో వచ్చే పదేళ్లలో దీనిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. నిఘా, సైబర్ ప్రొటెక్షన్‌తో ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉంటాడని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ వ్యవస్థ శత్రువులు, ఉగ్రవాదాలను నుంచి కీలక ప్రదేశాలను కాపాడుతుందని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తిగా ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయజెండాను ఎగురువేసిన అనంతరం జాతినుద్దేశించి మోదీ ప్రసంగించారు. ఇజ్రాయెల్ 'ఐరన్ డోమ్', అమెరికా ప్రతిపాదిత 'గోల్డెన్ డోమ్' తరహాలో ప్రధాని ప్రకటించిన డిఫెన్సివ్ బ్లాంకెట్‌గా 'సుదర్శన్ చక్ర' ఉండనుంది. ఇటీవల ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్, కంట్రోల్ సిస్టమ్‌తో సుమారు 100 గంటల సేపు పాక్ క్షిపణులను సమర్ధవంతంగా తిప్పికొట్టింది. ఈ క్రమంలో భారత్‌ను ఎలాంటి ముప్పునైనా

- మిగతా 2 లో

## ప్రపంచ వేదికపై భారత్‌కు సముచిత గౌరవం లభిస్తోంది



- భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రపంచ నేతలు
- భారత్ సాధించిన విజయాలు అందరికీ తెలిసినవే అన్న పుతిన్
- శుభాకాంక్షలు తెలియజేసిన ఫ్రాన్స్

ఢిల్లి : భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

- మిగతా 2 లో

## రాహుల్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారని మండిపాటు



ఢిల్లి : 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకాకపోవడం తీవ్ర రాజకీయ దుమారం రేపింది. ఈ అంశంపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. రాహుల్ గాంధీ ఒక 'పాకిస్థాన్ ప్రేమికుడు' అని, ఆయనకు జాతీయ ప్రాముఖ్యత ఉన్న కార్యక్రమాలపై గౌరవం లేదని ఘాటుగా విమర్శించింది. ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన ప్రధాన వేడుకలకు రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే దూరంగా ఉన్నారు. దీనిపై బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా తీవ్రంగా స్పందించారు. "రాహుల్ గాంధీ ఒక పార్ట్‌టైమ్ రాజకీయ

- మిగతా 2 లో

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాహుల్ రాకపోవడంపై దుమారం
- భారత్ వ్యతిరేకి రాహుల్ అంటూ బీజేపీ విమర్శలు
- ఎర్రకోట వేడుకలకు రాహుల్ గైర్హాజరు.. 'పాకిస్థాన్ ప్రేమికుడు' అంటూ బీజేపీ ఫైర్!

## ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే

- మహిళలకు ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.
- మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుదేదని తెలిపారు.
- కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



విజయవాడ, ఆగస్టు 15: ఆవకాయ పట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద

- మిగతా 2 లో

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి అడ్డులేదు

- విజయవాడ మున్సిపల్ స్టేడియంలో 79వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- జాతీయ జెండా ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన సీఎం
- అధికారం చేపట్టిన ఏడాది కాలంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్‌కు బాటలు



అమరావతి : కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేకపోవటంతో పాటు, అభివృద్ధికి అడ్డు, సుపరిపాలనకు పోటీ కూడా లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇది ఆల్ టైం రికార్డ్ అని అభివర్ణించారు. దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందుతోందని తెల్చిచెప్పారు. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభి ంచామన్నారు. అధికారం చేపట్టిన ఏడాది కాలంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్‌కు బాటలు వేసేలా తొలి రోజు నుంచి పని చేస్తున్నామని వెల్లడించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడారు. 79వ స్వాతంత్ర్య దిన వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా భారతీయులకు,

- మిగతా 2 లో

## 'స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం

- ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు, పవన్, లోకేశ్
- 'స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభం
- కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేష్




అమరావతి : మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి గుహల వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 'స్త్రీ శక్తి' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?, మంత్రి నారా లోకేశ్?లు పాల్గొన్నారు. మహిళల ఉచిత ప్రయాణానికి జీరో ఫేర్ టికెట్ జారీని సీఎం ప్రారంభించారు. అనంతరం మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్ ఇచ్చి వారితో కలిసి విజయవాడ పీఎన్‌బీఎస్ సిటీ టెర్మినల్ వరకూ చంద్రబాబు, పవన్ కల్యాణ్?, లోకేశ్?లు బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలు భారీగా తరలివచ్చారు. అడుగడుగునా మంగళహారతులతో మంగళగిరి మహిళలు ఘనస్వాగతం పలికారు. డీజే, తీన్ మార్ నృత్యాలతో

- మిగతా 2 లో

# సంపాదకీయం

## మళ్ళీ చిగురించిన దోస్తీ




అమెరికాతో చెడుతున్నకొద్దీ, చైనాతో స్నేహం పెరుగుతోంది. గురువారం చైనా అధికారప్రతినిధి భారత్‌తో సంబంధాలమీద చేసిన వ్యాఖ్యలు వస్తున్న మార్పును స్పష్టంగా సూచిస్తున్నాయి. భారత్ అభ్యంతరాలను గుర్తించడం, పొరపాట్లను సరిదిద్దుకోవడం, విశ్వాస్నాన్ని పెంచే చర్యలు చేపట్టడం గురించి ఆయన నిర్దిష్టంగా మాట్లాడారు. ఉభయదేశాల మధ్యా సరిహద్దు వాణిజ్యాన్ని పునరుద్ధరించేందుకు ఐదేళ్ళ తరువాత ప్రయత్నాలు జరుగుతున్నాయంటేనే, కొత్త ప్రేమలు చిగురిస్తున్నాయని అర్థం. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం పర్వతశ్రేణుల్లో జరగబోతున్న ఈ ప్రయత్నం పరిమాణం రీత్యా పెద్దది కాకున్నా, ఒక సానుకూల పరిణామం. త్వరలోనే చైనా విదేశాంగమంత్రి మనదేశంలో పర్యటించడం కూడా గల్వాన్ ఘాతుకం అనంతరం ఉభయదేశాలమధ్యా పెరిగిన దూరాన్ని తగ్గించేందుకు ఉపకరిస్తుంది.సుంకాల సమ్మెటదెబ్బలతో సరిపెట్టకుండా, ఏవో పాతకక్షలూ కోపతాపాలూ ఉన్నట్టుగా అమెరికా అధ్యక్షుడు భారత్‌తో వ్యవహరిస్తున్న నేపథ్యంలో, చైనాతో మన దోస్తీ పెరుగుతోంది. ఉభయదేశాలూ గతంలో పరస్పరం విధించుకున్న శిక్షలూ ఆంక్షలను సడలించడమో, తొలగించడమో జరుగుతోంది. బీజింగ్‌నుంచి ఎరువుల సరఫరా తిరిగి మొదలైంది, చైనా పౌరులకు భారత్ టూరిస్టు వీసాలు ఇస్తోంది. భారత్%-%చైనా మధ్య నేరుగా విమానసర్వీసులు నడిపే ప్రయత్నం కూడా జోరందుకుంది. ఉభయదేశాల మధ్యా సరిహద్దు వివాదాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నప్పటికీ, ఉన్నతస్థాయిలోనే చేయాల్సిన కొన్ని కీలక నిర్ణయాలు ఇంకా మిగిలే ఉన్నాయి. చైనా విదేశాంగమంత్రి పర్యటన, భారత భద్రతాసలహాదారు అజిత్ దోభాల్‌తో భేటీ ఈ వివాదాల పరిష్కారానికి దోహదపడవచ్చునని ఆశ. ఇక, అక్టోబర్‌లో జరగనున్న షాంఘై సహకార సంఘం సదస్సుకు హాజరుకావాలని ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయించుకున్నందుకు చైనా సంతోషిస్తోంది. చైనా దినపత్రిక గ్లోబల్ టైమ్స్ తన సంపాదకీయంలో మోదీని ప్రశంసిస్తూ, హిందీ చీనీ భాయిభాయి తరహాలో అనేక మంచిమాటలు రాసింది.భారత్ - చైనా మధ్య ఐదేళ్ళపాటు కొనసాగిన ఎడబాటు ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ దయవల్ల, క్రమంగా తొలగిపోతోంది. భారత్‌ను తప్పుబట్టిన చైనానోటినుంచే ఇప్పుడు ప్రశంసలు వింటున్నాం. చైనాకు పోటీగా ఈ ప్రాంతంలో భారత్‌ను నిలబెట్టి, బలోపేతం చేసి, చైనా ఎదుగుదలనూ, విస్తరణవాదాన్నీ నియంత్రించాలన్న దశాబ్దాల అమెరికా వ్యూహాన్ని ట్రంప్ అతివేగంగా, స్వల్పకాలంలోనే తలకిందులు చేసేశారు. ట్రంప్ తొలివిడత ఏలుబడిలో మోదీతో పెరిగిన సాన్నిహిత్యం, భారత్‌మీద ఆయన కురిపించిన ప్రత్యేక ప్రేమలూ విస్మరించలేనివి. ట్రంప్ 'మగా', భారత్ 'మిగా' కలసి 'మెగా' అయిందంటూ మోదీ మొన్న ఫిబ్రవరిలో చేసిన ప్రసంగం ఆ దోస్తీకీ అద్దంపట్టింది. కానీ, కొద్దినెలల్లోనే గాలి తిరిగిపోయింది. ఆపరేషన్ సిందూర్‌ను ఆపింది నేనేనని ట్రంప్ చెప్పుకోవడం, అవును నిజమేనంటూ పాకిస్థాన్ ప్రశంసించడం, ఆప్తమిత్రుడు మోదీ మాత్రం దానిని కాదనడం, ముప్పైసార్లు అదేపనిగా చెప్పుకుంటున్నా అవునని తలూపకపోవడం తెలిసిందే. నోబెల్‌శాంతికి నూరుశాతం అర్హుడనని అనుకుంటున్న ట్రంప్ అహన్ని దెబ్బతీసిన ఫలితమే ఈ సుంకాలూ భారత్‌కు డెడ్ ఎకానమీ అంటూ శాపాలూ అని విశ్లేషకుల వాదన. భారత్‌లాంటి మిత్రదేశాలను ట్రంప్ తన దూకుడు నిర్ణయాలతో దూరం చేసుకోవడం సరికాదని నిక్కీ హేలీ వంటివారు హితవులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో ఒక బలమైన సంఘటిత శక్తిని అమెరికా ఎదుర్కోవాల్సి వస్తుందని అక్కడి మాజీ భద్రతాసలహాదారులు భయపడుతున్నారు. పాతస్నేహాలను గాలికొదిలేసి, శత్రువుకంటే అన్యాయంగా ట్రంప్ పరిగణిస్తున్న ఫలితంగానే ఇప్పుడు రష్యాతో రాసుకుపూసుకోవడానికీ, చైనాతో చేయి కలపడానికీ భారత్‌కు మరింత వీలుకలిగింది. ఆరేళ్ళ తరువాత మోదీ చైనా పర్యటనకు సిద్ధపడటమే కాక, పుతిన్‌తో టెలిఫోన్ సంభాషణ, ఆయన అక్టోబర్‌లో వస్తూండటం మార్పుకు నిదర్శనం. ఈ పరిణామాలన్నీ అంతిమంగా రష్యా - ఇండియా - చైనా (ఆర్ఐసి) త్రైపాక్షిక కూటమి పునరుద్ధరణకు మార్గాన్ని సుగమం చేస్తాయని అమెరికా మీద ఆగ్రహంతో ఉన్న విశ్లేషకుల నమ్మకం.

## స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం

పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు జరిపి కార్యకర్తలు మాస్ జాతర చేశారు. ఉండవల్లి గుహలు, ఉండవల్లి సెంటర్, తాడేపల్లి ప్యాలెస్, తాడేపల్లి సెంటర్, కనకదుర్గ వారధి మీదుగా పీఎన్‌బీఎస్ సిటీ టెర్మినల్ వరకూ చంద్రబాబు, పవన్, లోకేశ్ బస్సు ప్రయాణం సాగింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్?, లోకేశ్? బస్సు ప్రయాణ మార్గంలో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. బస్సు ప్రయాణించే ప్రయాణించే మార్గంలో మూడు పార్టీల జెండాలతో ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. ప్రతీ సెంటర్?లో 'థాంక్యూ సీఎం సర్' అంటూ మహిళల నినాదాలతో మంగళగిరి నియోజకవర్గం మార్మోగింది. మహిళలు తాడేపల్లి ప్యాలెస్ వద్దకు పెద్దఎత్తున చేరుకుని చంద్రబాబు, పవన్ కల్యాణ్?, లోకేశ్?లు ప్రయాణించే బస్సుకు ఘన స్వాగతం పలికారు. తాడేపల్లి జగన్ నివాసం సమీపంలో చంద్రబాబు, నారా లోకేశ్?, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్? చిత్రపటాలకు నేతలు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. అయిదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం: మహిళలు 5 రకాల బస్సుల్లో రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణం చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంది. ఆధార్, ఓటరు, రేషన్ కార్డు చూపించి బస్సులో ప్రయాణించొచ్చు. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా 2.62 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందనుండగా, పథకం అమలు వల్ల ప్రభుత్వంపై ఏటా 1,942 కోట్ల భారం పడనుంది. ఉచిత బస్సు ప్రయాణాన్ని ట్రాన్స్‌జెండర్లకూ వర్తింపు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### శ్రీకృష్ణుడి స్ఫూర్తితో సుదర్శన్ చక్ర..

## ఎర్రకోట వేదికగా మోదీ

రక్షించేందుకు మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. '2035 నాటికి ఈ రక్షణ కవచాన్ని (సుదర్శన్ చక్ర) విస్తరించడం, పటిష్టం చేయడం, ఆధునీకరించడం చేస్తాం. శ్రీకృష్ణుని స్ఫూర్తితో సుదర్శన్ చక్ర మార్గాన్ని ఎంచుకున్నాం. పూర్తి రీసెర్చ్‌తో అభివృద్ధి చేసి, దేశీయంగానే దీనిని రూపొందిస్తాం. ప్రతి పౌరుడు దీనికింద సురక్షితంగా ఉన్నట్టు భావిస్తాడు' అని మోదీ తెలిపారు.

### సుదర్శన్ చక్ర ప్రత్యేకతలు

సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా రూపొందించనున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉంటాయి. ప్రభుత్వ రక్షణ పరిశోధనా సంస్థలు, ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యంతో ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఈ వ్యవస్థను రూపొందించనున్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి అడ్డులేదు

**మొదటిపేజీ తరువాయి -** ప్రపంచంలోని తెలుగు వారికి, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం పొందిన 8 దశాబ్దాల కాలంలో దేశంలో అనేక మార్పులు జరిగాయన్నారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కూడా అనేక ఎత్తుపల్లాలను చూసిందని గుర్తు చేశారు. సంక్షేమం- అభివృద్ధి- సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పారు. 2014లో రాష్ట్ర విభజనతో రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడటంతో కొత్త సవాళ్లతో రాష్ట్ర ప్రయాణం సాగిందని వివరించారు. 2024 ఎన్నికల్లో 'ప్రజలు గెలవాలి- రాష్ట్రం నిలవాలి' అనే ఎన్డీఏ నినాదాన్ని ప్రజలు నమ్మి చారిత్రాత్మకమైన తీర్పునిచ్చి నిశబ్ద విప్లవాన్ని సృష్టించారని సీఎం తెలిపారు.'పేదల సేవలో' కార్యక్రమంలో 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన బిడ్డ చదువుకోవాలని కలలుకనే పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని రూ. 10వేల కోట్లతో అమలు చేస్తున్నామని ప్రకటించారు. అన్నదాత సుఖీభవ పథకంలో మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు మేర ఈ పథకం ద్వారా అందించామన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తూ, ఏటా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చామని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ప్రయాణాన్ని కానుకగా ఇస్తున్నామన్నారు. 16,347 పోస్టులతో నిర్వహించిన మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరకు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దు చేశామని చెప్పారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు తిరిగి తీసుకువచ్చి, 204 అన్నా క్యాంటీన్లలో 5.16 కోట్ల మందికి రూ.5 లకే కడుపునింపుతున్నామన్నారు. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచి ఆలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు కల్పించామని చెప్పారు.40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పినట్లు కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించామని చంద్రబాబు వెల్లడించారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తూ, మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు అందించామన్నారు. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా ఏ వర్గాన్ని నొప్పించకుండా, ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చామని స్పష్టం చేశారు. 'అడవితల్లి బాటలో' కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టిన మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. ఇమామ్‌లకు 10,000, మౌజన్లకు 5,000 చొప్పున గౌరవవేతనం ఇస్తున్నామన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామని చెప్పారు. ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించి తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించామన్నారు. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. అర్చకుల వేతనాల్ని రూ.15 వేలకు పెంచి, ఆలయాల్లో అన్యమతస్తులు లేకుండా చూస్తున్నామని వెల్లడించారు. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టి, ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించామన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకునే మద్యం పాలసీని రూపొందించి, నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నామని చెప్పారు. నవ్యాంధ్రకు దిగ్గజ ఐటీ కంపెనీలైన గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయని వివరించారు. ప్రజాపాలనలో సాంకేతికతను విస్తృతం చేసి, వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్ర' ద్వారా పరిపాలనలో కొత్తదనాన్ని తీసుకొచ్చి 700 పౌర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తామన్నారు. మనది డెడ్ ఎకానమీ కాదు గుడ్ ఎకానమీ అని తేల్చిచెప్పారు. ఆర్థికశక్తిగానే కాకుండా, సైనిక శక్తిలోనూ మనమేంటో ఆపరేషన్ సింధూర్‌తో నిరూపించామన్నారు. శత్రుదేశాలు తూటాలు పేల్చితే మిసైళ్లతో బదులిచ్చిన మన త్రివిధ దళాలకు జై కొడదామని పిలుపునిచ్చారు. తవ్విన కొద్దీ గత ప్రభుత్వ తప్పులు, అప్పులు, అవకతవకలు, అక్రమాలు వెలుగు చూస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం 5 ఎళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్ దెబ్బతీసి, వ్యవస్థల్ని నిర్వీర్యం చేయటంతో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10లక్షల కోట్ల రూపాయల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారని దుయ్యబట్టారు. 5ఏళ్లు ఎక్కడా అభివృద్ధి చేయకపోగా, రహదారుల గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు.వరదను భరించాలి కానీ, వరద నీటితో ప్రయోజనం పొందకూడదంటే ఎలా కుదురుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లిస్తూ, సముద్రంలోకి వృథాగాపోయే నీటినే వినియోగిస్తామని వివరించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకు నష్టం వాటిల్లదని పునరుద్ఘాటించారు. ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ప్రకాశం జిల్లాను కరువు నుంచి బయటపడేసే వెలుగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వచ్చే ఏడాది జూలై కల్లా సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నామని వెల్లడించారు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే దిగువ రాష్ట్రంగా ఆ నష్టాలను, కష్టాలను భరిస్తున్నామని, దిగువ రాష్ట్రంగా అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని నిలదీశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసి సకాలంలో పనులు జరిగేందుకు సహకరించిందన్నారు. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి పల్లెకు, ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 250 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించామని తెలిపారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ విధానంతో ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్, రియల్ టైమ్ మానిటరింగ్ విధానాలతో ప్రజారోగ్యానికి సంజీవనిగా వైద్యశాఖను తీర్చిదిద్దామని వెల్లడించారు. మానవత్వంతో స్పందించి సీఎం సహాయ నిధి నుంచి ఇప్పటివరకూ రూ. 552 కోట్లు అందించామన్నారు. రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్లుగా నగరాలు, పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేసి, 100 గజాల్లోపు స్థలాల్లో ఎటువంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటిని నిర్మించుకునే అవకాశాన్ని కల్పించామన్నారు.

# ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా..అది మహిళలతోనే

**మొదటిపేజీ తరువాయి -** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయన్నారు. మహిళలకు ప్రత్యేక వర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని తెలిపారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. గతంలో మద్యపాన నిషేధం చేస్తానని ఓ రాక్షసుడు చెప్పాడన్నారు. కానీ..జే బ్రాండ్స్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లి,చెల్లిని పట్టించుకోని వ్యక్తి..ఇతర మహిళలకు న్యాయం చేస్తారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి చెల్లికి న్యాయం చేశాకే నా గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ కియర్ కట్‌గా స్పష్టం చేశారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పాటు పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసింది కూడా సీఎం చంద్రబాబే అన్నారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. మహిళలను కించ పరిచేలా సీరియళ్లు ,చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర చీఫ్ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇవ్వడమే కానీ.. తీసుకోవడం తెలియని గొప్ప వారు మహిళలని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. స్త్రీ లకు ఎంతగానో ఉపయోగపడే పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు కొత్త ఒరవడిని ప్రారంభించారన్నారు. ప్రజలు ఆనందంగా ఉంటే చాలు.. అదే కోటి వరాల జల్లు అని సీఎం చంద్రబాబు భావిస్తారని తెలిపారు. హ్యాపినెక్స్ ఇండెక్స్‌ను అమలు చేస్తున్నది సీఎం చంద్రబాబేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి -** నేడు దేశం సుసంపన్నంగా ఉందని ఆకాంక్షించారు. పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నామని, సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన అని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని, సన్నబియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని రేవంత్? రెడ్డి చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న సీఎం రేషన్ షాపులు పేదవాడి ఆకలి తీర్చే భరోసా కేంద్రాలుగా మారాయని తెలిపారు. రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారు : గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టామని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని సగర్వంగా నిలబడ్డామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. విత్తనాలు వేసేనాటికే రైతుల ఖాతాల్లో రైతుభరోసా ఇచ్చామని, పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశామని తెలిపారు. రైతు పండించిన చివరిగింజ వరకు ధాన్యం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్న సీఎం ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారని తెలిపారు. కాళేశ్వరం నుంచి నీరు రాకపోయినా : కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించామని సగర్వంగా చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్, కోయిల్‌సాగర్‌తో వరి పండిస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుస్తున్నామని, గత ప్రభుత్వం పదేళ్లపాటు వారికి సొంతింటి కలను దూరం చేసిందని సీఎం రేవంత్? రెడ్డి దుయ్యబట్టారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తులు లేకుండా పేదరికమే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని అన్నారు. బీసీ బిల్లులు ఆమోదించండి : సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉందని, సామాజిక కుల, ఆర్థిక, రాజకీయ, విద్య సర్వేను ఒక యజ్ఞంలా చేశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సామాజిక సర్వే చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేశామని, మార్చి 2న బిల్లులు తెచ్చామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లులను త్వరగా ఆమోదించాలని గోల్కొండ కోటపై నుంచి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. లక్ష కోట్లు వృథా చేశారు : గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న రేవంత్? రెడ్డి, మన వాటా సాధించే వరకు ఎవరి బెదిరింపులకు లొంగేది లేదని అన్నారు. మన భూములు సస్యశ్యామలం అయ్యాకే మరొకరి నీళ్ల గురించి ఆలోచిస్తామని, నెహ్రూ నిర్మించిన సాగర్, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్‌తోనే మనకు నీళ్లు అందుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసిందని దుయ్యబట్టారు. రూ.లక్ష కోట్లు వృథా చేసి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోవటం అనేది జరగదని తేల్చి చెప్పారు.

### రాహుల్ బాధ్యతా రాహిత్యంగా

## వ్యవహరించారని మండిపాటు



అని ఆయన ఆరోపించారు. బీజేపీ ఎంపీ, మరో అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది కూడా రాహుల్ తీరును తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీకి దేశ వ్యతిరేక ధోరణులు ప్రదర్శించడం కొత్తేమీ కాదని, ఇది వారి చరిత్రలోనే ఉందని అన్నారు. జాతీయ ప్రాముఖ్యత ఉన్న సందర్భాలను అవమానించడం ద్వారా రాహుల్ గాంధీ అదే పరంపరను కొనసాగిస్తున్నారని విమర్శించారు. అయితే, రాహుల్ గాంధీ తన పార్లమెంట్ నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌లో ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమంలో పాల్గొనేందుకే ఢిల్లీ వేడుకలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సమాచారం. అయినప్పటికీ, జాతీయ వేడుకకు ఆయన గైర్హాజరు కావడంపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తుండటంతో ఈ అంశం రాజకీయంగా వేడెక్కింది.

## ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

చివరి దశకు చేరుకున్నాయి. వీటిలో సాధ్యమైనన్ని ఇళ్లను నెలాఖరు లేగా పూర్తి చేసి ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్? మినహా మొత్తం 3.68 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయగా అందులో 3.13 లక్షల మంజూరు పత్రాలు జారీ చేశారు. వాటిలో 1.96 లక్షల గ్రౌండింగ్? అయ్యాయి. పునాది దశలో 85వేలు, గోడ దశలో 10వేలు ఉండగా 98,969 (26.85శాతం) ఇళ్లు పురోగతిలో ఉన్నాయి. లబ్ధిదారులు అన్ని విషయాలు తెలుసుకునేలా వెబ్?సైట్? : మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని లబ్ధిదారులకు తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ముఖ్యంగా ఇళ్ల పురోగతి, బిల్లుల మంజూరుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్?లైన్?లో తెలుసుకునేలా వెబ్?సైట్?లో అప్?డేట్? చేయనున్నారు. అందుకు ఈ నెల 9వ తేదీ నుంచి పలు మార్పులు చేస్తూ వచ్చింది. దీని ప్రకారం లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ ఇళ్ల గురించి పూర్తి సమాచారాన్ని ఇంట్లోనే ఉండి తెలుసుకోవచ్చు. ఇంకా ఆ వివరాన్నీ తెలుగు, ఇంగ్లీష్?, హిందీ మాధ్యమాల్లో అందుబాటులో ఉంటాయి. దీంతో ఎవ్వరైనా సమాచారాన్ని సులువుగా అర్థం చేసుకోవచ్చు. బిల్లులు జమ కాకపోవడానికి పలు కారణాలు : పలు జిల్లాల్లో నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఇప్పటివరకు మొదటి దశకు సంబంధించి బిల్లులు ఖాతాల్లో జమకాలేదు. దీంతో వారు అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ఆందోళనకు గురవుతున్నారు. ఇందిరమ్మ ఇంటిని రద్దు చేశారా? సాంకేతిక కారణాలతో బిల్లులు నిలిచాయా? అన్న వివరాలు తెలియక అయోమయానికి గురవుతున్నారు. అప్పులు చేసిన ఇళ్లను ప్రారంభించిన వారు ఆవేదనకు గురవుతున్నారు. బిల్లులు రాక, ఇళ్లు పూర్తవ్వక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే లబ్ధిదారులు బ్యాంకు వివరాలు తప్పుగా ఇవ్వడం, ఖాతాలు ఇన్?యాక్టివ్?గా ఉండడం వంటి తదితర కారణాలతో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని అధికారులు గుర్తించారు. అందుకే ఇలాంటి విషయాలు లబ్ధిదారులు తెలుసుకోవడానికి వెబ్?సైట్?లో మార్పులు చేశారు. లబ్ధిదారులు తమ ఫోన్, ఆధార్, రేషన్ కార్డు, అప్లికేషన్ నంబర్లలో దేనితోనైనా లాగిన్ అయి వివరాలు తెలుసుకోవచ్చు. దీంతో ఇంటి నిర్మాణ బిల్లులు ఎక్కడ పెండింగులో ఉంది? ఏ అధికారి పర్యవేక్షిస్తున్నారు? వంటి వివరాలు ఆన్‌లైన్‌లో సులువుగా తెలిసిపోతుంది. బిల్లు ఏ కారణంతో బిల్లు నిలిచిపోయిందన్న విషయాన్ని లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ తిరగకుండా తాను ఉన్నచోటు నుంచే స్వయంగా తెలుసుకొని లోపాలను సరిదిద్దుకునే అవకాశం కూడా ఉంది.

## ఫామ్‌హౌస్‌కు చేరుకున్న కవిత

ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటివారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీలో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీఆర్, హరీష్ రావులతోపాటు పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏప్రిల్‌లో వరంగల్ వేదికగా ఆ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఆ పార్టీ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె కవిత లేఖ రాయడం.. ఆ లేఖ ఇటీవల బహిర్గతం కావడంతో.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీలకు ఆయుధం దొరికినట్లు అయింది. అంతేకాకుండా.. బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ఈ లేఖ ద్వారా బహిర్గతమైనట్లు అయింది. దీంతో కవితతో కేసీఆర్, కేటీఆర్‌లు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం సైతం సాగుతోంది. అలాంటి వేళ.. కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# చెప్పులు కుట్టే వికలాంగ వ్యక్తితో జాతీయ జెండావిష్కరణ



**తెలంగాణసేన :** "చెప్పులు కుట్టువాని సేవకు ఈ దేశం అప్పు పడ్డది" అని గుఱ్ఱం జాషువా గారన్నట్లు ఆ చెప్పులు కుట్టే వికలాంగ వ్యక్తితో జాతీయ జెండావిష్కరణ చేయించి గౌరవించుకోవడం జరిగింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ముందు గ్రామ మాదిగ విద్యార్థి, యువజనుల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండావిష్కరణ కార్యక్రమం గ్రామంలో చెప్పులు కుట్టే వికలాంగ వ్యక్తి కట్టెల రమేష్ గారితో నిర్వహించి గౌరవించుకోవడం జరిగింది. 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులపై ఇంకా అనేకమైన అవమానాలు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. మహనీయులు కలగన్న అవమానాలు, అసమానతలు, దోపిడీ పీడనలు లేని నిజమైన స్వతంత్ర భారతం కోసం అందరం కలిసి కట్టుగా ముందుకెళ్లాలని రాజ్యాంగ ఫలాలు అందరికి న్యాయంగా దక్కాలని ఈ సందర్భంగా విద్యార్థి యువజనులు కోరారు. ఈ కార్యక్రమంలో కట్టెల లింగస్వామి, పండి రాకేశ్, కట్టెల ప్రదీప్, బోయ అనిల్, కట్టెల ప్రశాంత్, కట్టెల విజయ్, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# టీఎస్జేయు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.....



**వేములవాడ,ఆగష్టు 15, (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణంలో శుక్రవారం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఎన్యుజేఐ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్ గుప్త,వేములవాడ పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోడం కనకయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సీట్లు పంపిణీ చేసుకొని, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు జుట్టు మల్లేశం,తాటిపల్లి నర్సింహా స్వామి,దూస రాజేందర్,ప్రధాన కార్యదర్శి గున్నాల నరేష్,ఏనుగుల శ్రీనివాస్,నూక సంతోష్,చిలుక బాబు,కోడం సురేష్,అనుమల్ల అనీష్,ముఖ్య సలహాదారులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు






**మిడ్జిల్.15 ఆగస్టు తెలంగాణ సేన :** మండల కేంద్రంలోని గ్రామాలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయం. పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగర వైభవంగా శుక్రవారం జరుపుకున్నారు ముందుగా తావాస్లిల్దార్ కార్యాలయంలో పులి రాజా ఎంపీడీవో వివిధ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా వేడుకున్నారు కార్యక్రమంలో అన్ని గ్రామాల అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు

# ముధోల్ సీఐ, ఎస్సై లకు ఘన సన్మానం



**ముధోల్,15ఆగస్టు(తెలంగాణ సేన న్యూస్):** మండల కేంద్రమైన ముధోల్ లో పశువులను అపహరణ చేసిన దొంగలను పట్టుకున్న కేసులో కీలక పాత్ర పోషించిన ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై బి ట్ల పెర్సిస్ లను పోతన్న యాద వ్ ఆధ్వర్యంలో ముధోల్ గ్రామ స్తులు శుక్రవారం ఘనంగా శా లువాతో సన్మానించి మిఠాయి లను తినిపించారు.ఈ సంద ర్భంగా గ్రామస్తులు మాట్లాడు తూ గ్రామంలో పశు వుల దొంగ తనాలతో రైతులు తీవ్ర ఆందో ళనకు గురయ్యారన్నారు.15 రోజుల వ్యవధిలో పశువుల దొంగలను పట్టుకోవడం అభి నందనీయమన్నారు. రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వ హించి దొంగతనాల నివారణకు మరింత బస్తిని చేపట్టాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంగాధర్,బాబు, రమా కాంత్ పటేల్, సాయి, దప్కల్ సాయి, చందు సింగ్,మల్లేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి



**వ౦౦ ఘోల్ : ఆ గ ష్ట 15:తెలంగాణ సేన న్యూస్ :** తా నూర్ మండలంలోని బోసి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బిజెపి నాయకులు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తానూర్ మం డలంలోని బోసి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరికాదన్నారం చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపైన విరోచితంగా పోరాటం చేసిన వీర వనిత అని పేర్కొన్నారు. వెంటనే విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోరిపోతన్న, మాజీ ఎంపిటిసి దేవోజీ భూమేష్, నాయకులు ధర్మపురి సుదర్శన్, తాటివార్, రమేష్, ధర్మపురి శ్రీనివాస్ , మేత్రి సాయినాథ్ ,బతినోళ్ల సాయి, గంగాధర్, కాసారం శ్ శ్రీకాంత్ మోహన్ యాదవ్, లవన్ తో పాటు తదితరులున్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినో త్సవ వేడుకలు







**ముధోల్,15ఆగస్టు (తెలం గాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆ యా గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవే టు కార్యాలయాలు, పాఠశా లల్లో 79వ స్వాతంత్ర దినోత్స వ వేడుకలను అంగరంగ వైభ వంగా శుక్రవారం జరుపుకు న్నారు. ముందుగా తహసీల్దార్ కార్యాల యంలో తహసిల్దార్ శ్రీలత ,స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ మల్లేష్, ఎంపీ డీవో కార్యాలయంలో ఎంపీడీవో శివ కుమార్, మం డల విద్యా వనరుల కార్యాల యంలో ఎం ఈఓ రమణ రెడ్డి, ఐసిడిఎస్ కార్యాలయంలో ఇంచార్జ్ సీడీపివో సరోజిని,వ్య వసా య పరిశోధన స్థానంలో శాస్త్ర వేత్త దినేష్, వ్యవసాయ యం కార్యాలయంలో ఏవో రచన, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపాల్ బుచ్చ య్య, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కనక మహాలక్ష్మి, గ్రా మపంచా యతీ లో ఈవో అ న్వర్ అలీ,ప్రె స్ క్లబ్ కార్యాల యంలో షఫీ ఉల్లా ఖాన్,మ ల్లేష్,సునీల్, అ క్షర, రబింద్రా, శ్రీ సరస్వతి పాఠ శా లల్లో జరికోట్ సుభాష్, అసంవార్ సాయినాథ్, సారథి రాజు, చైత న్య ఆధ్వర్యంలో అధ్యక్షులు దప్కల్ సాయి,ఆటో యూని యన్ అధ్యక్షులు ప్రవీణ్ లు జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం తెలి పారు. ఈ సంద ర్భంగా పలువురు మా ట్లాడుతూ దేశ నా యకులు దే శానికి చేసిన సేవ లు చిరస్మర ణీయమని కొనియాడారు.

# దేశ సేవకు పునరంకితం కావాలి....

## – జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్
## – జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 15 (తెలంగాణ సేన) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు,సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు.స్వాతంత్ర్య పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు, ఆర్.ఐలు, ఎస్.ఐ లు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్......





**వేములవాడ,ఆగష్టు 15 (తెలంగాణ సేన) :**వేములవాడ మండలంలోని హమాలీ కార్మిక సంఘం కార్యాలయం ఎదుట 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధ్యక్షులు పోలాస నరేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు కోరుకున్న స్వప్నం ఏమిటంటే, దేశ స్వాతంత్ర్యం ద్వారా లభించిన ఫలాలు, రాజ్యాంగ పరిరక్షణలు, సామాజిక న్యాయం ఇవన్నీ బడుగు, బలహీన వర్గాలు, అట్టడుగు వర్గాలు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వర్గాలకు అందాలని అన్నారు.బ్రిటిష్ పాలకులు వ్యాపారానికని వచ్చినా, కాలక్రమేణా దేశాన్ని ఆక్రమించి, సంపదను దోచుకొని తమ దేశానికి తరలించారని, వారికి వ్యతిరేకంగా అనేక మంది మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలి పోరాడారని నరేందర్ గుర్తు చేశారు. వారిలో చాలామంది చిత్రహింసలు అనుభవించి, ఏండ్ల తరబడి జైళ్లలో మగ్గారని, వారి త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు.హమాలీ కార్మిక సంఘం తరఫున స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించబడినాయి. స్వాతంత్ర్యం ద్వారా వచ్చిన లాభాలను సామాన్య ప్రజలకు చేరవేసే విషయంలో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని, అప్పుడే స్వాతంత్ర్య సమరయోధుల కళలు నెరవేరతాయని నరేందర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గజ్జెల శేఖర్, ప్రధాన కార్యదర్శి గుండం బాలయ్య, సంఘ నాయకులు ముక్కెర స్వామి, శంకర్, రాజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## – జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
## – అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
## – ఉత్తమ సేవలు అందించిన అధికారులు,సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ
## – లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ







**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 15 (తెలంగాణ సేన) :**దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి.గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

**"లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ"**

జిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి.గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.

# ఉత్తమ సేవల కు ముధోల్ వాసికి అవార్డు



**ముధోల్,15ఆగస్టు(తెలంగాణ సేన న్యూస్)్గ** పోలీస్ శాఖలో ఉత్తమ సేవలను అందించినందుకు నియోజకవర్గ కేంద్రమైన ము ధోల్ కు చెందిన కానిస్టేబుల్ దప్కల్ నాగేష్ ఉత్తమ అవార్డు ను అందుకున్నాడు. 79వ స్వా తంత్ర దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పి సాయి చైతన్య, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, తెలంగాణ బిసి కమిషనర్ చైర్మన్ నిరంజ న్ చేతుల మీదుగా ఉత్తమ ప్ర శంస అవార్డును అందుకున్నా డు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉంటూ శాంతి భద్ర తల పరిరక్షణ ధ్యేయంగా ఎల్ల ప్పుడు పనిచేస్తానని తెలిపా రు. దీంతో ఉత్తమ అవార్డు అం దుకోవడంతో నగేష్ కు పోలీస్ సిబ్బంది, స్నేహితులు, గ్రామ స్తులు అభినందనలు తెలిపారు.

# గోనెల భాగ్యలక్ష్మి మృతదేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట తెలంగాణ సేన** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులు కీర్తిశేషులు గోనెల సుధాకర్ ముదిరాజ్ భార్య భాగ్యలక్ష్మి శుక్రవారం ఉదయం గుండె పోటుతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, నర్సంపేట పట్టణ నాయకులు నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్ లు భాగ్యలక్ష్మి మృతదేహంపై పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ నల్లబెల్లి మండల నాయకులు మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం యాదవ్, మాజీ సర్పంచ్ గుండాల కుమారస్వామి ముదిరాజ్ , శ్రీశైలం ముదిరాజ్ పిట్టల రామస్వామి, పిట్టల రమేష్

తెలంగాణ సేన

శనివారం 16 - 08 - 2025

## జెండా ఆవిష్కరణ చేసిన గంగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు



**గంగారం తెలంగాణ సేన :** ఈ సందర్భంగా జాడి వెంకటేశ్వర్లు మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఆగస్టు 15, 1947లో మనం భారతదేశం బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నాం.భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో త్యాగాలకు ప్రతీక. అహింస సిద్ధాంతాన్ని ఏకతాటిపై నడిపించిన గాంధీ కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారు. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి. దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం! మన దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈసం రమ సురేష్, మహిళా అధ్యక్షురాలు ఈసం నర్సక్క, మాజీ సర్పంచులు చింత సమ్మక్క , సుంచ వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రాధారపు కొమురయ్య, సీనియర్ నాయకులు జెజ్జారి సాంబన్న, రవి,సమ్మన్న వీరస్వామి, పరిషిక వీరస్వామి, బుర్క యాదగిరి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో కంటెస్టెంట్ కార్పొరేటర్ బండపల్లి భవాని శంకర్ పాల్గొన్నారు



**తెలంగాణ సేన న్యూస్ /జూబ్లీహిల్స్ నియోజకవర్గం :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను రహమత్ నగర్ డివిజన్ లోని వివిధ బస్తీలలో బండపల్లి భవాని శంకర్ (నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి/కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పోరేటర్ రహమత్ నగర్ (102 )- డివిజన్ ఆధ్వర్యంలో అజహారుద్దీన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జూబ్లీహిల్స్ మరియు, అంజన్ కుమార్ యాదవ్ (సికింద్రాబాద్ మాజీ) పార్లమెంట్ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసి, రహమత్ నగర్ చౌరస్తాలో, తదుపరి హెచ్.ఎఫ్.నగర్ ఫేస్-2,కార్మిక నగర్,రహమత్ నగర్ బంగారు మైసమ్మ టెంపుల్ రోడ్డు, ఎస్.పి.ఆర్. హిల్స్ చౌరస్తా,సుభాష్ చంద్రబోస్ నగర్, ఓం నగర్,మరియు టి.అంజయ్య నగర్ బస్తీలల్లో ముఖ్య అతిథులు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గ్యారా నాగరాజు ,జూబ్లీహిల్స్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయి సూరజ్, డివిజన్ మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు మేఘన పద్మ ,డివిజన్ మహిళ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు సువర్ణమ్మ, డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యస్.శివ, మరియు రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులందరూ పాల్గొన్నారు.

## ఆర్. ఎం. పి మరియు పి. ఎం. పి. సంఘం ఆధ్వర్యంలో "స్వాతంత్ర్య దినోత్సవ" వేడుకలు





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 15 :** రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సూపర్ బజార్ లోని, "రత్నపాలి క్లినిక్" ముందు ఘనంగా "స్వాతంత్ర దినోత్సవ" వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హుజూరాబాద్ మండల అధ్యక్షుడు "పంజాల తిరుపతి గౌడ్" జెండా ఎగరవేయడం జరిగినది. .అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. తర్వాత వారు మాట్లాడుతూ. ఈ సందర్భంగా భారతావని స్వతంత్రం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గార్ల పోరాట ఫలితాన్ని ఎన్ని తరాలైన మర్చిపోలేమని కొనియాడనైనది.స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలని,వారి త్యాగాలను మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు.ఆ త్యాగధనుల స్ఫూర్తితో వారు చూపిన మార్గంలో నడవాలని,దేశాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.సుసంపన్నమైన భారతదేశం కోసం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సుంకరి మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సొల్లు మహేందర్, కోశాధికారి గుడిశాల సదానందం, జాయింట్ సెక్రెటరీ మంచికట్ల రవీందర్, ఉపాధ్యక్షుడు బింగి శ్రీనివాస్, మరియు ప్రభాకర్, సుధాకర్, రఘునాథం, రాజమల్లు, శ్రీకాంత్, తిరుపతి, దాసి, రవీందర్ ఎల్లయ్య, దేవేందర్, సదానందం, దేవేందర్, కందుకూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వార్డెన్ గా ప్రశంసా పత్రం



**కొత్తగూడ తెలంగాణ సేన :** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా ఉత్తమ వార్డెన్ గా అవార్డు అందుకున్న కొత్తగూడ మండల ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహం వార్డెన్ మల్లెల భాగ్యమ్మ వారికి కొత్తగూడ మండలం మాజీ ప్రజాప్రతినిధులు పత్రికా మీడియా సోదరులు శుభాకాంక్షలు తెలిపారు.

## చల్ల నారాయణరెడ్డిని సన్మానించిన తహసిల్దార్ కొత్తగూడ




**కొత్తగూడ తెలంగాణ సేన :** రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ తెలంగాణ కు చల్ల నారాయణరెడ్డి ని నియామకం చేసిన సందర్భంగా.. తహసీల్దార్ కొత్తగూడ డి రాజు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పరమేశ్వర్ జూనియర్ అసిస్టెంట్ జనగాం పాపారావులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించిన వజ్జ సారయ్య



**కొత్తగూడ తెలంగాణ సేన :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు.ఎందరో సమరయోధుల పోరాట విజయం మరెందరో మహనీయుల త్యాగ ఫలం ప్రజాస్వామ్య స్వేచ్ఛను గౌరవిస్తూ... భారతీయులుగా మన బాధ్యతలు నిర్వర్తిద్దాం ..! బంగారు భవిష్యత్తును నిర్మిద్దాం !! అన్నారు .ఈ కార్యక్రమంలో కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ గ్రామ కమిటీ నాయకులు అన్ని విభాగాల నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హుజూరాబాద్ నియోజకవర్గములో జనహృదయ నేత వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు

- నియోజకవర్గ వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు.
- హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసిన వొడితల ప్రణవ్.
- సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు.
- మండల,పట్టణ,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు
- నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభిమానులు.













**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 15 :** ప్రజా సంక్షేమం కాంక్షించి రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ సమయంలో,ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ కేపబులిటి ఉన్న లీడర్ గా ఎదిగిన నాయకుల్లో వొడితల ప్రణవ్ ఒకరు. శుక్రవారం రోజున వొడితల ప్రణవ్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో అర్ధరాత్రి నుండే పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ అభిమానులు,కార్యకర్తల కోలాహలాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య కోసం కృషి చేసిన వారిని స్మరించుకోవాలని,వారి అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్ళాలని సూచించారు.దేశ స్వాతంత్ర్యం రోజు తన పుట్టిన రోజు కావడం సంతోషంగా ఉందని,కార్యకర్తలు అభిమానులు తనపై చూపిస్తున్న ప్రేమ వెలకట్టలేదని అన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని అన్నారు.

**రక్తదాన శిబిరాలు ఏర్పాటు.**

జన్మదిన సందర్భంగా హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాల్లో మండల,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాల్లో ఆయన పాల్గొన్నారు.

**దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**

హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్.ఆయన జన్మదిన సందర్భంగా తన స్వగ్రామం సింగపూర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హుజూరాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవస్థానంలో,అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామిదేవాలయంలో,జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఉచిత అన్నదాన కార్యక్రమాలు**

ప్రణవ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు అభిమానులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.నియోజకవర్గవ్యాప్తంగా పలు కూడలిలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు.ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బీ,ఆర్,ఎస్,పార్టీ మాగంటి సునీత పాల్గొన్నారు



**తెలంగాణ సేన న్యూస్ /జూబ్లీహిల్స్ నియోజకవర్గం :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను రహమత్ నగర్ వివిధ బస్తీలలో సునీత మాగంటి, బీ,ఆర్,ఎస్,పార్టీ జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సునీత మాగంటి ముఖ్య అతిథులుగా విచ్చేసి, రహమత్ నగర్ చౌరస్తాలో,తదుపరి హెచ్.ఎఫ్.నగర్ ఫేస్-2,కార్మిక నగర్,రహమత్ నగర్ మైసమ్మ టెంపుల్ రోడ్డు, ఎస్.పి.ఆర్. హిల్స్ చౌరస్తా,సుభాష్ మరియు బస్తీలల్లో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ వేడుకలో ఆమె ప్రసంగాలు కూడా చేసారు, దేశ సమగ్రత కోసం ప్రోత్సాహం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీ,ఆర్,ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు కట్టుదిట్టమైన నాశ ముక్త్ భరత్ - భైంసా ఏరియా ఆసుపత్రితో పాటు పలు విద్యాసంస్థల్లో ప్రతిజ్ఞ



**భైంసా: ఆగష్టు 15:తెలంగాణ సేన న్యూస్ :** మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు అవగాహన కార్యక్రమంలో భాగంగా భైంసా ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో 'ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామరావు పటేల్ గారు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్ గారు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని యాంటీ నార్కోటిక్స్ సోల్జర్ ట్రైనర్, ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకార్ లక్ష్మణ్ నేతృత్వంలో నిర్వహించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు.కేవలం ఆసుపత్రిలోనే కాకుండా, విద్య భారతి జూనియర్ కళాశాల, మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్, స్కాలర్ ప్లే స్కూల్, యూత్ కి, ఋషి స్కూల్ సహా మరికొన్ని కళాశాలలు, పాఠశాలల్లో కూడా వాడేకార్ లక్ష్మణ్ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించి, యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు.

## జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**జిల్లా అధ్యక్షుడు కత్తు రోజు అశోక్**



**భైంసా:ఆగష్టు 15:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా... ఈనెల 24న బాసర సరస్వతి పుణ్యక్షేత్రం లో నిర్వహించనున్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆరవ మహాసభలను విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు అశోక్ చారి అన్నారు శుక్రవారం రోజు భైంసా పట్టణంలో భైంసా డివిజన్లోని అన్ని మండలాల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్ష కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ మధుసూదనాచారి ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్ . తల్లోజు ఆచారి. రాష్ట్ర అధ్యక్షుడు తో పాటు కార్యవర్గ సభ్యులు తదితరులు రానున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లాలోని ప్రతి గ్రామం నుండి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయగలరని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకోజి కిషన్ జిల్లా కోశాధికారి గంగ నరసయ్య ప్రధాన కార్యదర్శి రవీంద్ర చారి భైంసా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ డాక్టర్ సాగర్ అశోకవర్ధన్ చారి ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భైంసా కళాశాలలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ ఉత్సవాలు



**భైంసా:ఆగష్టు 15:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా పట్టణంలో గల వివిధ కళాశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఇందులో భాగంగా వశిష్ట జూనియర్ కళాశాల మరియు జిపి లడ్డ డిగ్రీ కళాశాల మరియు జిపి లడ్డ డి.ఎడ్ కళాశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు ఈ వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఉపన్యాసాలు మరియు దేశభక్తి గీతాలను ఆలపించి స్వతంత్ర సమరయోధుల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ లు మరియు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**భైంసా:ఆగష్టు 15:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా పట్టణంలో గల నారాయణ పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నాను.అలానే విద్యార్థులు భైంసా లోని వీధుల గుండా ఊరేగింపులో పాల్గొని నృత్య ప్రదర్శనలు చేశారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో పాఠశాల ఎ జి యం.ప్రసాద్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎ జి యం ప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభు,డీన్ గంగాధర్, ఏవో గజ్జరం,వి పి లు ప్రవళిక ,హరిత అలాగే ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఎన్ హెచ్ ఎస్ సి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్**



**నర్సంపేట తెలంగాణ సేన :** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో ఆధ్వర్యంలో నర్సంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి ఎన్ జి ఓ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీని పురస్కరించుకుని భారత దేశవ్యాప్తంగా భారతీయులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండు బాబ్జీ, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కదారి సురేష్, నర్సంపేట కన్వీనర్ నూనె రంజిత్ కుమార్, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజ లక్ష్మి, చెన్నారావుపేట టౌన్ చైర్మన్ కారుపోతుల శ్రీదేవి, వైనాల రజిత లతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నాచారం దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం నాచారం దేవస్థానం ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీందర్ గుప్త ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరించారు, అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారి ఆదేశానుసారం దేవాలయంలో ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిషనర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు కొత్తపల్లి శ్రీనివాస్, ఉష శ్రీ, కూచవరం సంతోష్ పంతులు, నాయకం శ్రీనివాస్, సిబ్బంది సుధాకర్ నరేందర్ పాండు, భక్తులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ పోరాట ఫలితమే నేటి స్వాతంత్రం

**ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పేరాల గోపి**



**సూర్యాపేట జిల్లా,తెలంగాణ సేన :** నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ప్రతిభ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పేరాల గోపి జాతీయ జెండా ని ఎగరవేశారు. అనంతరం మాట్లాడుతూ 79 ఏళ్ళ స్వాతంత్ర భారతంలో నేటికీ మహిళల పైన దళితుల పైన ఆదివాసుల పైన అత్యాచారాలు హత్యలు జరగటం ప్రభుత్వాల వైఫల్యం అన్నారు. దేశంలో ఎంతో మంది పేద ప్రజలకి నేటికీ ఉండటానికి ఇళ్ళు,తినటానికి తిండి, కట్టుకోవటానికి బట్టలు లేని ప్రజలు ఉన్నారంటే ప్రభుత్వాలు సిగ్గు పడాలన్నారు. నేటి స్వాతంత్రం అంత కూడా భగత్ సింగ్, రాజ్ గురు, సుకు దేవ్, చంద్ర శేఖర్ అజాద్ లాంటి మారేందరో అమరుల పోరాట ఫలితం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ యూత్ ప్రధాన కార్యదర్శి వంగూరి అవిల్లమల్లు, సహాయ కార్యదర్శి పేరాల రాజు,క్రిడల కార్యదర్శి బోడ జగదీష్ మాజీ గౌరవ అధ్యక్షులు పేరాల యాదగిరి, మాజీ అధ్యక్షులు వంగూరి కుమార్,పేరాల లక్ష్మణ్,బోడ రమేష్,వంగూరి బాలరాజు,యల సమ్మయ్య,డ్రైవర్ యూనియన్ ఉపాధ్యక్షులు వంగూరి మహేష్,వ్యవస్థాపకులు పేరాల అనిల్, వంగూరి యాదగిరి యూత్ సభ్యులు పేరాల అబ్బాస్,పేరాల ఉపేందర్,వంగూరి నాగరాజు,బోడ సురేష్, బోడ దిలీప్,పేరాల వెంకటేష్,బోడ ప్రవీణ్,బోడ మధు,పేరాల వెంకటేష్,పేరాల రాకేష్, గ్రామ వాసులు బోడ ముత్తయ్య, పేరాల మల్లయ్య, బోడ సైదయ్య,యల పాపయ్య,వంగూరి గిరి, వంగూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలను తలపిస్తున్న తహసీల్దార్ కార్యాలయ ఆవరణం





**ముధోల్:ఆగష్టు 15: తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణం మురికి కాలువలను తలపిస్తోంది.చిన్నపాటి వర్షం కురిసిన కార్యాలయ ఆవరణంలో నీరు నిలవడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది.నీరు నిలవడం ఇదే మొదటి సారి కాకున్నా ఇట్టి సమస్యపై కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.కార్యాలయ ప్రవేశం నుండి లోపలి గేటు దగ్గర వరకు నీరు నిలుస్తోంది.ఇదే వాతావరణంలో శుక్రవారం స్వాతంత్ర వేడుకలు జరిపారు.మరి ఇకనైనా నీరు నిలువకుండా ఏదైనా పరిష్కార మార్గం చేస్తారో లేదో చూడాలి.

## తాపీ మేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో జెండా వేడుకలు




**ముధోల్,15ఆగస్టు(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ లోని తాపీ మేస్త్రి సంఘం ఆధ్వ ర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా శుక్రవారం జరుపుకున్నారు.ముందుగా తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు కసిమ్ మేస్త్రి ఆధ్వ ర్యంలో మహాత్మ గాంధీజీ, డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రప టాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం జాతీయ పథకాన్ని ఎగరవే సి జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి ఒక్కరు మ హ నీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మేస్త్రి లు కిషోర్, బాదు ల్లా, మస్తాన్ తోపాటు తదితర లు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో రెండు ప్రైవేటు బస్సులు ఢీ.. ముగ్గురు దుర్మరణం

### నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఘోర రోడ్డు ప్రమాదం




జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో నంద్యాల-తిరుపతి జాతీయ రహదారిపై రెండు ప్రైవేటు బస్సులు ఢీకొన్నాయి. జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో నంద్యాల-తిరుపతి జాతీయ రహదారిపై రెండు ప్రైవేటు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 18 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను నంద్యాలలోని దవాఖానకు తరలించారు.తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్తున్న రెండు బస్సులు మార్గంమధ్యలో ఆళ్లగడ్డ వద్ద ఢీకొన్నాయి. ముందు వెళ్తున్న జగన్ ట్రావెల్స్ బస్సును వెనుక నుంచి వస్తున్న శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో శ్రీకృష్ణ ట్రావెల్స్‌లో ఇద్దరు, మరో బస్సులో ఒకరు మరణించారు. మృతిచెందినవారి వివరాలు తెలియాల్సి ఉంది

# టెండర్లు సరే.. బకాయిలు ఇచ్చేదెప్పుడో!

**టెండర్లు సరే.. బకాయిలు ఇచ్చేదెప్పుడో!**
**ఉచిత చేపపిల్లల సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల**
**గత రెండు సంవత్సరాల బకాయిలు రూ.143 కోట్లపై మాత్రం అస్పష్టత**
**ఆ బకాయిలు తేల్చిన తర్వాతే ప్రక్రియ ముందుకెళ్లాలంటున్న కాంట్రాక్టర్లు**
**పథకాన్ని నీరుగార్చుతున్నారని పలువురు మత్స్యకారుల విమర్శలు**



ప్రభుత్వం 2025-26 సంవత్సరం కోసం ఉచిత చేపపిల్లల పంపిణీకి షెడ్యూల్ ప్రకటించింది. ఈ నెల 18 నుంచి 30 వరకు టెండర్లు స్వీకరించనున్నట్టు తెలిపింది. ప్రభుత్వం 2025-26 సంవత్సరం కోసం ఉచిత చేపపిల్లల పంపిణీకి షెడ్యూల్ ప్రకటించింది. ఈ నెల 18 నుంచి 30 వరకు టెండర్లు స్వీకరించనున్నట్టు తెలిపింది. ఈ మేరకు గురువారం సచివాలయంలో పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి%ొ% రాష్ట్ర మత్స్యసహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి షెడ్యూల్ ప్రకటించారు. ఈ ఏడాది ఆరున్నర లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ.47.03 కోట్లతో అత్యాధునిక ఎగుమతి ప్రధాన చేపల హోల్‌సేల్ మార్కెట్ నిర్మిస్తామని తెలిపారు. నిరుడు చేప పిల్లల పంపిణీలో జరిగిన అవకతవకల మీద విజిలెన్స్ విచారణ నడుస్తున్నదని చెప్పారు. కానీ రెండేండ్లకు సంబంధించి.. చేపపిల్లల సరఫరా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన రూ.143 కోట్ల బకాయిలపై స్పష్టత ఇవ్వకపోవడంపై కాంట్రాక్టర్లు, మత్స్యకారులు మండిపడుతున్నారు. ప్రభుత్వ తీరుపై అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. బకాయిలపై స్పష్టత ఇచ్చిన తర్వాతే కొత్త షెడ్యూల్‌పై ముందుకు వెళ్లాలని తేల్చిచెప్పారు.

**నాడు సంక్షేమం.. నేడు నిర్లక్ష్యం**

రాష్ట్రంలోని మత్స్యకారులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో బీఆర్‌ఎస్ హయాంలో ప్రారంభించిన ఉచిత చేప పిల్లల పథకం కాంగ్రెస్ పాలనలో నీరుగారుతున్నది. ఏటా ఈ పథకానికి ఖర్చుచేసే నిధులతోపాటు పంపిణీ చేసే చేప పిల్లల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతున్నదని మత్స్యకారులు మండిపడుతున్నారు. రేవంత్‌రెడ్డి సర్కారుకు ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో నిరుడు ఈ ప్రక్రియ చాలా ఆలస్యమైంది. ఫలితంగా నిర్దేశించిన లక్ష్యంలో కనీసం 50% కూడా సాధించలేకపోయింది. చేపలు ఆశించిన సైజు పెరగకపోవడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది కూడా టెండర్ల షెడ్యూల్‌ను ఆలస్యంగా ప్రకటించింది. మే నెలలో జరగాల్సిన టెండర్ల ప్రక్రియను ఆగస్టులో వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు ముందుగానే రావడం, ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువులు, కుంటలు, జలాశయాలు కళకళలాడుతున్నాయి. కానీ, చేపపిల్లలను వదిలేందుకు మత్స్యశాఖ తీవ్రజాప్యం చేసిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కేసీఆర్ పాలనలో భరోసా**


2016లో నాటి సీఎం కేసీఆర్ ప్రారంభించిన ఉచిత చేపపిల్లల మత్స్యకారులకు ఎంతో భరోసా కల్పించింది. అప్పటి నుంచి ఏటా వానకాలం సీజన్‌లో జూలై నుంచి సెప్టెంబర్ మధ్య రాష్ట్రవ్యాప్తంగా జలాశయాల్లో చేపపిల్లలను పండుగ వాతావరణంలో వదిలేవారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిరుడు సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు చేప పిల్లలను వదలడంతో అవి ఆశించిన స్థాయిలో పెరగక మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు. రాష్ట్రంలో 29,434 చెరువులు, కుంటలు ఉన్నాయి. వాటిలో దాదాపు 100 కోట్ల చేపపిల్లలు, రొయ్య పిల్లలను వదలాల్సి ఉన్నది. కానీ రెండేండ్లుగా చేపపిల్లలను సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు మత్స్యశాఖ దాదాపు రూ.143 కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించాల్సి ఉన్నది. కానీ బకాయిలు చెల్లించనందున ఈ సారి టెండర్లలో పాల్గొనేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపడంలేదని తెలుస్తున్నది.

## శ్రీవారి నవంబర్ దర్శనాలకు 20న డ్రా



తిరుమల శ్రీవారి నవంబర్ నెల దర్శనాలు, గదుల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)వెల్లడించింది. తిరుమల శ్రీవారి నవంబర్ నెల దర్శనాలు, గదుల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)వెల్లడించింది. శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన నవంబర్ కోటాను ఆగస్టు 18న ఉదయం 10 గంటలకు, ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆగస్టు 20న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నది. ఈ టికెట్లు పొందినవారు ఆగస్టు 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటల్లోగా సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరుకానున్నాయి.

## తల్లీబిడ్డపై చిరుత దాడి.. గాయపడ్డ చిన్నారికి ఆసుపత్రిలో చికిత్స



ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో చిరుత దాడులు కలవరం సృష్టిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో చిరుత దాడులుకలవరం సృష్టిస్తున్నాయి. తిరుమల ఘాట్‌రోడ్డులో చిరుతల సంచారం కలకలం రేపుతుండగా నంద్యాల జిల్లా శ్రీశైలం సమీపంలో బుధవారం రాత్రి తల్లీ బిడ్డలపై దాడి చేసి గాయపరిచింది.శ్రీశైలానికి 12 కి.మీ దూరంలోని చెంచుగూడెం చిన్నారుట్లలో తల్లి అంజమ్మ తన బిడ్డతో కలిసి నిద్రపోయింది. రాత్రి చిరుత ఒక్కసారిగా ఇద్దరిపై దాడి చేసి చిన్నారిని ఎత్తుకెళ్లింది. తండ్రి అంజయ్య కేకలు వేయడంతో చిరుత చిన్నారిని వదిలివెళ్లింది. గాయపడ్డ చిన్నారిని సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు.సమాచారం అందుకున్న అటవీ, పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిరుత అటవీ శివారు ప్రాంతంలో సంచరిస్తున్నందున గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు

# వెయ్యికోట్ల దోపిడీకి స్కెచ్

**వెయ్యికోట్ల దోపిడీకి స్కెచ్**
**లైఫ్‌ట్యాక్స్ పేరిట కాంగ్రెస్ దొంగదెబ్బ**
**రూ. లక్ష బైక్‌కు అదనంగా రూ.3300 వడ్డింపు**
**ఆదాయం కోసమే రేవంత్‌రెడ్డి పన్ను మార్గం**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజం**




'కాంగ్రెస్ సర్కారు లైఫ్‌ట్యాక్స్ పెంపు పేరిట పేద, మధ్య తరగతి వర్గాలను దొంగ దెబ్బకొట్టింది..అప్పుజేసో, లోన్‌తీసుకొనో ఓ కారు కొనుక్కుందామనుకొనే వారి ఆశలపై నీళ్లు చల్లింది..'అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ సర్కారు లైఫ్‌ట్యాక్స్ పెంపు పేరిట పేద, మధ్య తరగతి వర్గాలను దొంగ దెబ్బకొట్టింది..అప్పుజేసో,లోన్‌తీసుకొనోఓకారుకొనుక్కుందామనుకొనే వారి ఆశలపై నీళ్లు చల్లింది..'అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు విరుచుకుపడ్డారు. రూ. 1000 కోట్ల పన్ను భారం మోపి పేదల నడ్డివిరిచిందని గురు వారం ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. సామాన్యుడు రూ. లక్ష ధర కలిగిన బైక్ కొనుగోలు చేయాలంటే రూ. 3300 లైఫ్ ట్యాక్స్ కట్టాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. ఏకంగా 12 శాతం ఉన్న పన్నును 15 శాతానికి పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆదాయం కోసం పన్నులు పెంచడం కాంగ్రెస్ సర్కారు దుర్మార్గానికి పరాకాష్ట అని నిప్పులు చెరిగారు. లైఫ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి పేదల రక్తం పీల్చుతున్నదని ధ్వజమెత్తారు. ఆదాయం సమకూర్చుకోవడంలో కాంగ్రెస్‌కు అపార అనుభవం ఉన్నదని ఎన్నికల వేళ భట్టి విక్రమార్క చెప్పిన మాటలను పన్నుల రూపంలో రేవంత్ నిజం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.'బ్యాంకుల వద్ద అణాపైసా అప్పు పుట్టట్లేదని, ఢిల్లీకి వెళ్తే అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా దొంగల్లాచూస్తున్నారని,చెప్పులు ఎత్తుకెళ్లేందుకు వచ్చిన దొంగల్లా భావిస్తున్నారనిచెప్పినసీఎం రేవంత్‌రెడ్డి.. ఖజానా నింపుకొనేందుకు పన్ను మార్గాన్ని ఎంచుకున్నారు..' అని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.


**హ్యామ్ రోడ్ల ప్రైవేట్ కంపెనీలకు..**

హ్యామ్ మోడల్ పేరిట పల్లె రోడ్లను ప్రైవేట్ కంపెనీలకు ధారదత్తం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్రలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. హ్యామ్ రోడ్లకు రుణాలు సేకరించేందుకే ట్యాక్స్ పెంచిందని ఆరోపించారు. కంపెనీలకు మొబిలైజేషన్ అడ్వాన్సులు, యాన్యుటీల చెల్లింపునకు టోల్ ద్వారా వసూలు చేయమని చెబుతున్న ప్రభుత్వం దొడ్డిదారిన లైఫ్‌ట్యాక్స్ పేరిట దోచుకుంటున్నదని విమర్శించారు. వెంటనే లైఫ్‌ట్యాక్స్ పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**అసెంబ్లీలో చెప్పిందేంటి..చేస్తున్నదేంటి?**


'ఆదాయం సమకూర్చుకోవడంలో కాంగ్రెస్‌కు అపారమైన అనుభవం ఉన్నదని..ఎట్టి పరిస్థితుల్లో పన్నులు పెంచబోం..'అంటూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయని హరీశ్‌రావు ఆగ్రహించారు. నాడు చెప్పిందేంటి? ఇప్పుడు చేస్తున్నదేంటి? అని సూటిగా ప్రశ్నించారు. ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని నిప్పులు చెరిగారు. ఆదాయం పెంచడం, సంపద సృష్టించడం, పేదలకు పంచడం తమకు చేతగాదనే విషయం నిరూపించుకున్నదని ఆరోపించారు.ఆరుగ్యారెంటీలు,సంక్షేమపథకాలనుతూతూ మంత్రంగా అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభు త్వం పన్నుల బాదుడుతో పేద, మధ్య తరగతి వర్గాలను దోపిడీ చేస్తున్నదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా పాలన చేతగాదని, ఆరు గ్యారెంటీలు అమలు సాధ్యం కాదని ఒప్పుకోవాలని, లేదంటే తప్పుకోవాలని డిమాండ్ చేశారు. లైఫ్ ట్యాక్స్ పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే తగిన సమయంలో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు

## ఖజానా జువెల్లర్స్‌లో దోపిడీ.. ముగ్గురు నిందితులు అరెస్ట్ హైదరాబాద్‌లో పట్టపగలే ఖజానా జువెల్లర్స్ దుకాణంలో




కాల్పులు జరుపుతూ దోపిడీకి పాల్పడిన కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ముగ్గురు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్: హైదరాబాద్‌లో పట్టపగలే ఖజానా జువెల్లర్స్ దుకాణంలోకాల్పులు జరుపుతూ దోపిడీకి పాల్పడిన కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ముగ్గురు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. బీదర్‌లో ఇద్దరిని, పుణెలో మరొకరిని అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురు నిందులు బీహార్‌కు చెందిన వారిగా గుర్తించారు. వారిని హైదరాబాద్‌కు తరలిస్తున్నారు.ఈ నెల 12న చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్‌లో పట్టపగలే దోపిడీ జరిగిన విషయం తెలిసిందే. నగల దుకాణంలోకి చొరబడిన దుండగులు డిప్యూటీ మేనేజర్‌పై కాల్పులు జరిపారు. ఆ తర్వాత షాపులోపల బంగారు ఆభరణాలకు సంబంధించిన స్టాల్స్ పగులగొట్టారు. అవన్నీ మూడు బ్యాగుల్లో నింపుకుని అక్కడినుంచి బయటకు వచ్చి బైకులపై వెళ్లిపోయారు. పోలీసులు వచ్చే సమయానికే పారిపోయిన దొంగల ముఠా.. సీసీ కెమెరాలపై కాల్పులు జరిపి వాటిని కూడా ధ్వంసం చేశారు.%కాగా, దోపిడీ ముఠా నెల క్రితమే బీహార్ నుంచి హైదరాబాద్‌కు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. జగద్గిరిగుట్టలో ఉంటూ ఓ గ్లాసు పరిశ్రమలో పనిలో చేరారు. బీహార్ నుంచి వచ్చేటప్పుడు తుపాకులు తెచ్చుకొని, కొన్ని రోజుల పాటు రెక్కీ నిర్వహించారు. దోపిడీ అనంతరం ఇక్కడి నుంచి పరారయ్యారు

# రైతుబీమా ఉన్నట్టా? లేనట్టా?



రైతుబీమా పథకం గందరగోళంగా మారింది. అసలు 2025-26 సంవత్సరానికి రైతుబీమా పథకం అమలవుతుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైతుబీమా పథకం గందరగోళంగా మారింది. అసలు 2025-26 సంవత్సరానికి రైతుబీమా పథకం అమలవుతుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 14వ తేదీ నుంచి కొత్త బీమా పాలసీ అమల్లోకి రావాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో మాత్రం ఏఈవోలు అదే రోజు అర్ధరాత్రి వరకూ రైతులనుంచి దరఖాస్తులు తీసుకోవడంతోపాటు వాటిని అప్‌లోడ్ చేసే పనిలోనే ఉన్నారు.ఈ నేపథ్యంలో గడువులోగా రైతుబీమాకు అర్హులైన రైతుల వివరాలను అధికారులు ఎల్‌ఐసీకి అందించారా? లేదా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అందించని పక్షంలో ఈ ఏడాది రైతుబీమా పథకం అమలుకాదని అధికారులు తెలిపారు. ఇదే జరిగితే రైతులకు కాంగ్రెస్ సర్కారు మరో పథకానికి శఠగోపం పెట్టడంతోపాటు తీవ్ర అన్యాయం చేసినట్టేన నే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ గందరగోళంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలమంది రైతు ల వివరాలు మిస్ కావడంతోపాటు వివరాల నమోదులో తప్పులు దొర్లినట్టు తెలిసింది. ఏటా మూడు లక్షలకుపైగా కొత్త రైతులు రైతుబీమాలో నమోదవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎంతమంది రైతులు నమోదయ్యారనే అంశంపై స్పష్టత లేదు.మూడు రోజులే గడువ ఏఈవోలు ఉక్కిరి బిక్కిరివాస్తవానికి ఈ నెల 13వ తేదీతో రైతుబీమా గడువు ముగుస్తుందనే విషయం అధికారులకు తెలియంది కాదు. ఈ నేపథ్యంలో గడువుకు 15 రోజుల ముందుగానే కొత్త రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవడంతోపాటు పాత రైతుల వివరాల్లో తప్పులను సరిచేయాల్సి ఉంటుంది. కానీ, వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రైతుబీమాకు అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలంటూ ఈ నెల 9న ఏఈవోలకు సర్క్యులర్ జారీ చేశారు.ఆ రోజు, ఆ మరుసటి రోజు(ఆదివారం) రెండు రోజులు కూడా సెలవులే. ఇక ఏఈవోలకు మిగిలింది మూడు రోజులే. దీంతో 15 రోజుల్లో చేయాల్సిన పనిని రెండు మూడు రోజుల్లో చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఏఈవోలంతా ఉక్కిరిబిక్కిరి అయ్యారు. గడిచిన మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఏఈవోలు కంటిమీద కునుకులేకుండా పనిచేశారు. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులపై ఏఈవోలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆలోచన లేకుండా, హడావుడి నిర్ణయాలు తీసుకుంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడుతున్నారు

# ఈ డ్రింక్స్ తాగితే లివర్ కు మస్తు రిలీఫ్ వస్తుంది..! సూపర్ గా పని చేస్తుంది..!



లివర్ శరీరంలో హానికర పదార్థాలను బయటకు పంపే ప్రధాన అవయవం. అయితే అది బాగా పనిచేయాలంటే కొన్ని సహజమైన డ్రింక్ లను రోజూ తీసుకోవడం అవసరం. ఇవి కాలేయాన్ని శుభ్రపరిచి ఆరోగ్యంగా ఉంచే విధంగా సహాయపడతాయి. ఇప్పుడు అలాంటి ఉత్తమమైన డ్రింక్ ల గురించి తెలుసుకుందాం. మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో లివర్ ఒకటి. ఇది శరీరంలో ఉన్న హానికరమైన విష పదార్థాలను బయటకు పంపించే క్రమంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే జీవనశైలి, ఆహారం, కాలుష్యం వల్ల లివర్ సరిగా పనిచేయకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అలాంటప్పుడు ఈ సహజ డ్రింక్ లను కొన్ని రోజులు ఉపయోగించి కాలేయాన్ని శుభ్రపరచుకోవచ్చు.ప్రతి ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం కలిపి తాగండి. ఇది కాలేయాన్ని శుభ్రపరిచే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కేవలం మూడు రోజుల్లోనే మీరు తేలికపాటు అనుభూతి పొందుతారు. రోజూ తాజా బీట్రూట్ రసం తాగటం వల్ల లివర్ ఆరోగ్యంగా మారుతుంది. ఇందులో ఉన్న బెటలైన్స్ అనే రసాయనాలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ కాలేయ కణాలను నయం చేస్తాయి. కొత్త కణాల ఏర్పాటుకు తోడ్పడతాయి. గోరువెచ్చని నీటిలో అర టీ స్పూన్ అల్లం రసం, ఒక స్పూన్ తేనె కలిపి తాగితే.. ఇది శరీరంలోని జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. అలాగే కాలేయంపై ఉన్న ఒత్తిడిని తగ్గించి దాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజుకి రెండు నుంచి మూడు కప్పుల గ్రీన్ టీ తాగడం ద్వారా లివర్ లో ఉన్న కొవ్వును తగ్గించవచ్చు. దీనిలోని కాటెచిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. గోరువెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు పొడి, చిటికెడు నల్ల మిరియాల పొడి కలిపి తాగండి. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం కాలేయాన్ని శుభ్రపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 లేదా 2 టేబుల్ స్పూన్లు యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి ఉదయం తాగడం వల్ల బైల్ ఉత్పత్తి పెరిగి లివర్ డిటాక్స్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. క్యారెట్, బీట్రూట్, ఆకుకూరల మిశ్రమంతో చేసిన వెజిటబుల్ జ్యూస్ నిత్యం తాగడం వల్ల కాలేయానికి అవసరమైన పోషకాలు అందుతాయి. ఇవి శరీరానికి డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. డాండెలియన్ రూట్.. ఈ చెట్టు వేరు నుంచి తయారయ్యే టీ బైల్ స్రవణాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయంలోని విషపదార్థాలను తొలగించడంలో కీలకంగా పని చేస్తుంది. రోజుకి 2-3 కప్పులు తాగవచ్చు. క్రాన్బెర్రీలలో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు కాలేయాన్ని రిపేర్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒక గ్లాసులో 75 శాతం నీరు, 25 శాతం క్రాన్బెర్రీ రసం కలిపి తాగడం ఉత్తమం. మిల్క్ థిస్టిల్ అనే మూలిక టీ రూపంలో తీసుకుంటే కాలేయ కణాలను రక్షించడమే కాకుండా.. అవి తిరిగి పునరుత్పత్తి కావడాన్ని ప్రోత్సహిస్తుంది. రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు తాగవచ్చు.ఈ డ్రింక్ లు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అయితే ఏవైనా తీవ్రమైన లివర్ సమస్యలు ఉంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి.

# కేవలం 20 నిమిషాలు.. దమ్ము కొట్టకుంటే మీ ఒంట్లో ఏం జరుగుతుందో తెలుసా?



నేటి యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు..ఆరోగ్యాన్ని గుల్ల చేసే కారకాల్లో పొగాకు ముందు వరుసలో ఉంటుంది. దీని వినియోగం మొత్తం ఆరోగ్యానికి హానికరం అని మనందరికీ తెలిసినప్పటికీ.. జీవనశైలిలో వీటి వినియోగాన్ని దూరం చేయడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. ముఖ్యంగా యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు పొగాకు వాడకం వల్లే సంభవిస్తున్నాయి. నిజానికి, ధూమపానం మానేయాలని నిర్ణయించుకున్న క్షణమే శరీరం నిమిషాల్లోనే నయం కావడం ప్రారంభిస్తుంది. మళ్లీ జీవితంలో పొగాకు ముట్టుకోకుండే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. 20 నిమిషాలు, 12 గంటలు, 9 నెలలు, 10 సంవత్సరాలు, 20 సంవత్సరాల తర్వాత.. ఇలా ఏ స్థాయిలో ధూమపానం మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో కూడా నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలో కలిగించే మార్పులు భవిష్యత్తులో ధూమపానం మానేయడానికి మనల్ని ప్రోత్సహిస్తాయి. ధూమపానం మానేసిన 20 నిమిషాల్లోనే, హృదయ స్పందన రేటు, రక్తపోటు ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడం ప్రారంభమవుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడటం ప్రారంభమవుతుంది. సిగరెట్ పొగలో కనిపించే కార్బన్ మోనాక్సైడ్ అనే హానికరమైన వాయువు, ధూమపానం మానేసిన 12 గంటల తర్వాత రక్తప్రవాహంలోకి వెళ్లడం ప్రారంభిస్తుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయి సాధారణ స్థితికి వస్తుంది. గుండె, ఊపిరితిత్తులపై భారాన్ని తగ్గిస్తుంది. అదే ధూమపానం మానేస్తే.. 24 గంటల తర్వాత గుండెపోటు ప్రమాదం తగ్గడం ప్రారంభమవుతుంది. పొగాకు ద్వారా ప్రవేశించే విష పదార్థాలను శరీరం స్వయంగా శుభ్రపరుస్తుంది. ధూమపానం మానేసిన 48 గంటల తర్వాత నరాల చివరలు పునరుత్పత్తి చెందడం ప్రారంభిస్తాయి. దీని వలన రుచి, వాసన తెలిపే ఇంద్రియాలు మెరుగుపడతాయి. ఈ సమయానికి నికోటిన్ అంతా శరీరం నుంచి బయటకు వెళ్లిపోతుంది. ధూమపానం మానేసిన 1 నుంచి 3 నెలల తర్వాత ఊపిరితిత్తుల పనితీరు గణనీయంగా మెరుగుపడటం ప్రారంభమవుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది. శారీరక శక్తి పెరుగుతుంది. రక్త ప్రసరణ స్థిరీకరించబడుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. ఊపిరితిత్తులలో సిలియా అని పిలువబడే చిన్న వెంట్రుకల లాంటి నిర్మాణాలు ఉంటాయి. ఇవి ధూమపానం మానేసిన 9 నెలల తర్వాత తిరిగి పెరగడం, సరిగ్గా పనిచేయడం ప్రారంభిస్తాయి. ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. తద్వారా దగ్గు, శ్వాసకోశ వ్యాధులను తగ్గిస్తుంది. ధూమపానం మానేసిన ఏడాది తర్వాత, ధూమపానం చేసేవారితో పోలిస్తే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం సగానికి తగ్గుతుంది. గుండె, రక్త నాళాలు, ఊపిరితిత్తులు తమను తాము మరమ్మతు చేసుకుంటూనే ఉంటాయి. 5 ఏళ్ల తర్వాత పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. నోరు, గొంతు, అన్నవాహిక, మూత్రాశయం క్యాన్సర్ల ప్రమాదాలు కూడా బాగా తగ్గుతాయి. ధూమపానం మానేసిన పదేళ్ల తర్వాత ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో చనిపోయే ప్రమాదం సగానికి సగం తగ్గుతుంది. స్వరపేటిక, క్లోమ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ధూమపానం మానేసిన 15 నుంచి 20 సంవత్సరాల తర్వాత కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదం సాధారణ స్థితికి చేరుతుంది. స్ట్రోక్, అనేక రకాల క్యాన్సర్ల దీర్ఘకాలిక ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి.

# ఆరోగ్యానికి ఏది మంచిది..? నిపుణులు ఏం చెబుతున్నారు..?



ఆహార పదార్థాలకు తీపి రుచి రావాలంటే చాలా మంది బెల్లం లేదా పంచదారను వాడుతుంటారు. అయితే ఆరోగ్యపరంగా ఈ రెండింటిలో ఏది మంచిదో తెలుసుకోవడం అవసరం. ఎందుకంటే ప్రస్తుత కాలంలో మనం తినే తీపి పదార్థాల ప్రభావం మన ఆరోగ్యంపై తీవ్రంగా పడుతోంది. బెల్లాన్ని తక్కువ స్థాయిలో మాత్రమే ప్రాసెస్ చేస్తారు. అది సహజ స్వరూపంలోనే ఎక్కువగా ఉంటుంది. ఇక పంచదార విషయానికి వస్తే.. అది పూర్తిగా రిఫైన్ చేయబడిన పదార్థం. దీని తయారీలో ఉండే సహజ పోషకాలు పూర్తిగా పోతాయి. అందువల్ల ఇది శరీరానికి ఏ ప్రయోజనమూ ఇవ్వదు.. కేవలం తీపి మాత్రమే అందిస్తుంది. బెల్లంలో మన ఆరోగ్యానికి అవసరమైన ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు లభిస్తాయి. ఇవి శరీరంలో రక్తహీనతను తగ్గించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మరోవైపు పంచదారలో మాత్రం గ్లూకోజ్ తప్ప వేరే పోషకాలు ఉండవు. బెల్లం సహజమైన లాక్సేటివ్ లా పని చేస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా పాత బెల్లం శరీరానికి ఇంకా మెరుగైన ఫలితాలను అందించగలదు. బెల్లంలో ఉండే ఐరన్, మన శరీరంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి ఇది మంచి సహాయకారి. బెల్లం తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహార పదార్థం. అంటే దీన్ని తీసుకున్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఇది మధుమేహ వ్యాధి ఉన్నవారికి మంచిది. ఇక పంచదార విషయానికి వస్తే.. దాని గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువగా ఉంటుంది. తినగానే రక్తంలో షుగర్ స్థాయిలు ఒక్కసారిగా పెరిగిపోతాయి. ఇది ఆరోగ్యానికి ముప్పుగా మారుతుంది ప్రస్తుత కాలంలో మనం తినే రిఫైన్డ్ పంచదారతో తయారైన పదార్థాల వాడకం పెరగడం వల్లే షుగర్, బరువు పెరగడం, గుండె సమస్యలు వంటి వ్యాధులు పెరుగుతున్నాయి. దీని వల్ల ఆరోగ్యంపై చెడు ప్రభావాలు ఎక్కువవుతున్నాయి. తీపి రుచి కోసం పంచదారకు బదులుగా బెల్లాన్ని వాడటం ఆరోగ్యానికి చాలా మేలైన ఎంపిక. బెల్లం సహజంగా తయారవుతూ.. శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తుంది. కాబట్టి రోజువారీ ఆహారంలో బెల్లాన్ని సరైన విధంగా వినియోగిస్తే ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడంలో సహాయపడుతుంది.

# సన్నబడాలని ఉందా? ఈ సంప్రదాయ పిండితో బరువు తగ్గడం ఎంత ఈజీనో



శరీర బరువు అదుపులో ఉంచుకోవాలని ఆశించేవారికి శుభవార్త! మన సంప్రదాయ భారతీయ ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారం ఉంది. అదే సత్తు. కేవలం రుచిలో గొప్పదైన ఈ ఆహారం, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే సత్తు, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే బరువును నియంత్రించడంలో ఎలా సాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. సత్తు, శనగలు లేదా ఇతర పప్పులను ఎండబెట్టి, వేయించి, మెత్తగా చేసిన పిండి. ఇది ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలతో నిండిన సంప్రదాయ భారతీయ సూపర్‌ఫుడ్. బరువు తగ్గాలనుకునేవారికి సత్తు గొప్ప ఎంపిక. ఇది త్వరగా కడుపు నింపుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో అనవసరమైన చిరుతిళ్లు తగ్గించుకోవచ్చు, బరువు తగ్గించే ఆహారంలో ఇది ఉత్తమమైనది.

**అధిక ప్రొటీన్:**

సత్తులో ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సాయపడుతుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అనవసరంగా తినడం తగ్గుతుంది, బరువు తగ్గడానికి ఇది కీలకం.

**ఫైబర్ పుష్కలం:**

సత్తులో గల ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ పోషకాలను సరిగా గ్రహిస్తుంది, జీవక్రియ మందగించడం వల్ల వచ్చే బరువు పెరుగుదలను అడ్డుకుంటుంది.

**జీవక్రియను పెంచుతుంది:**

ఐరన్, మెగ్నీషియం, కాల్షియం లాంటి ముఖ్యమైన పోషకాలు సత్తులో ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. జీవక్రియ పెరిగితే క్యాలరీలు సమర్థంగా ఖర్చవుతాయి, వేగంగా బరువు తగ్గవచ్చు.

**రక్తంలో చక్కెర నియంత్రణ:**

సత్తుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది. అంటే ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని, తగ్గడాన్ని నివారిస్తుంది. స్థిరమైన రక్తంలో చక్కెర ఆకలి బాధలను నియంత్రిస్తుంది, ఎక్కువగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**శరీర శుద్ధికి సాయం:**

సత్తు సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపుతుంది. శుభ్రమైన వ్యవస్థ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, జీవక్రియను పెంచుతుంది, వ్యర్థాలను సమర్థంగా తొలగించడం ద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది.

**తక్కువ క్యాలరీలతో శక్తి:**

అధిక క్యాలరీల ప్రాసెస్ చేసిన ఆహారాలకు భిన్నంగా, సత్తు సహజమైన శక్తి బూస్టర్. ఇది అనవసరమైన కొవ్వులు, చక్కెరలు లేకుండా నిరంతర శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఇది అద్భుతమైన పానీయం.

**బరువు తగ్గడానికి సత్తును ఐదు మార్గాల్లో తినవచ్చు:**

**సత్తు పానీయం:**

రెండు చెంచాల సత్తును ఒక గ్లాసు నీరు, చిటికెడు ఉప్పు, నిమ్మరసం కలుపాలి. ఈ పానీయం తక్కువ క్యాలరీలతో, ప్రొటీన్‌తో నిండి ఉంటుంది, గంటల తరబడి కడుపు నిండుగా ఉంచుతుంది. ఉదయం దీనిని తాగడం వల్ల జీవక్రియ నియంత్రణలో ఉంటుంది, రోజు మొత్తం ఆకలి తగ్గుతుంది.

**సత్తు మజ్జిగ:**

సత్తును మజ్జిగ, జీలకర్ర పొడి, నల్ల ఉప్పుతో కలిపి తాగాలి. ఇది ప్రొటీన్ నిండిన, జీర్ణక్రియకు అనుకూలమైన పానీయం. మజ్జిగ జీర్ణక్రియకు, గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది, సత్తు ప్రొటీన్, ఫైబర్ అందిస్తుంది. సత్తు రోటీ లేదా పరాటా: సత్తును గోధుమ పిండితో కలిపి పోషకమైన రోటీ లేదా పరాటా చేయాలి. ఈ కలయిక నిరంతర శక్తిని అందిస్తుంది, ఆకలి బాధలను తగ్గిస్తుంది, ఎక్కువగా తినకుండా చేస్తుంది.


**సత్తు లడ్డూ:**

**సత్తును బెల్లం, కొద్దిగా నెయ్యి కలిపి లడ్డూలు చేయాలి. ఈ ఆరోగ్యకరమైన శక్తి లడ్డూలు తీపి కోరికలను తీరుస్తాయి, బరువు పెరగకుండా చూస్తాయి. చక్కెర చిరుతిళ్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం.**

**సత్తు చిల్లా:**

సత్తు, తరిగిన కూరగాయలు, మసాలా దినుసులతో పిండి కలిపి పాన్‌కేక్‌లా కాల్చాలి. ఈ ప్రొటీన్ అధికంగా ఉండే వంటకం తేలికైనది, కడుపు నింపేది. ఇది ముఖ్యమైన పోషకాలను అందిస్తూ క్యాలరీల తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. ఈ వివిధ రూపాల్లో సత్తును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గించవచ్చు, అదే సమయంలో సరైన పోషణను, శక్తిని పొందవచ్చు.

# వంట రుచిని పెంచే ఆరోగ్య నిధి చింతపండు ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు







చింతపండును రోజువారీ వంటలలో ఉపయోగిస్తే దాని నుండి మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. చింతపండులో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. చింతపండును రోజూ తినడం ద్వారా, అనేక ప్రాణాంతక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది.

1 / 5

చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు. చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు.



2 / 5

షుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావుషుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావు.

3 / 5

జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా



పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది.

4 / 5

చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది. చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది.

# పాలలో లవంగాల పొడి కలిపి తాగితే ఎన్ని లాభాలో తెలుసా..?



ప్రాచీన ఆయుర్వేద శాస్త్రంలో లవంగానికి ప్రత్యేక స్థానం ఉంది. దీని వాసనతో పాటు ఆరోగ్యానికి ఇచ్చే మేలు వల్ల ఇది మన జీవితంలో భాగమైంది. లవంగాలను పొడి చేసి పాలలో కలిపి తాగితే ఇది సాధారణ పానీయంగా కాకుండా శరీరానికి ఎన్నో రకాల లాభాలను అందించే ఔషధంగా మారుతుంది. లవంగాల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తగినంత శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పాలతో కలిపిన లవంగాల పొడి ఈ పోషకాలను శరీరానికి త్వరగా అందజేసే శక్తిని కలిగి ఉంటుంది. లవంగాన్ని పాలలో కలిపినప్పుడు.. అందులో కార్మినేటివ్, స్టిమ్యులెంట్ లక్షణాలు బలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని రక్తప్రసరణను మెరుగుపరచడమే కాకుండా.. రక్తపోటును కూడా నియంత్రించడంలో సహాయపడతాయి. అధిక బీపీ సమస్య ఉన్నవారు ఈ పానీయం రోజూ తాగితే క్రమంగా ఆ సమస్యలో ఉపశమనం కనిపించవచ్చు. ఏకధాటిగా పని చేసి అలసటకు లోనయ్యే వారు లేదా శారీరక శక్తి తగ్గినట్లు అనిపిస్తే లవంగాల పొడి కలిపిన పాలు తాగడం వల్ల తక్షణ శక్తిని అందుకోవచ్చు. ఈ మిశ్రమం శరీరంలోని బద్ధకాన్ని పోగొట్టి చురుకుదనాన్ని పెంపొందించగలదు. ముఖ్యంగా ఉదయాన్నే లేదా రాత్రి నిద్రకు ముందు తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది. లవంగాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, మెటబాలిజాన్ని వేగంగా నడిపించే గుణాలు.. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడతాయి. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయకారిగా మారుతుంది. ఆహారం సరైన రీతిలో జీర్ణమవడానికి ఇది దోహదం చేస్తుంది. పేగుల వ్యవస్థను శుభ్రపరచడం, హానికరమైన బ్యాక్టీరియా చేరకుండా చూడడం లవంగాల ముఖ్యమైన లక్షణాల్లో ఒకటి. పాలతో కలిపిన లవంగాల పొడి మిశ్రమం గ్యాస్ సమస్యలు, కడుపులో గందరగోళాలు, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించగలదు. దీని వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా పనిచేస్తుంది. ఇంకా లవంగ పాలను నిత్యం తాగడం వల్ల ఎముకలు, దంతాలు బలంగా మారతాయి. ముఖ్యంగా వయస్సుతో వచ్చే ఎముకల బలహీనత, బోలు ఎముకల వ్యాధిని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఇందులోని కాల్షియం, ఫాస్పరస్, మాంగనీస్ వంటి ఖనిజాలు ఎముకల పటుత్వాన్ని పెంపొందిస్తాయి. సాధారణంగా మనం లవంగాన్ని వంటలలో రుచి కోసం ఉపయోగిస్తుంటాము. కానీ దీన్ని పొడిగా తయారు చేసి పాలలో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి చాలా విలువైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇది సహజసిద్ధమైన రోగనిరోధక శక్తిని పెంచే ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ డ్రింక్ రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకుంటే శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే అధిక మోతాదులో తీసుకోకూడదు. మితంగా మాత్రమే తీసుకోవాలి.

# బీఎండబ్ల్యూ కార్లు ప్రియం



జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ కొనుగోలుదారులకు మరోసారి షాకిచ్చింది. వచ్చే నెల 1 నుంచి బీఎండబ్ల్యూ కార్లు ప్రియం జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ కొనుగోలుదారులకు మరోసారి షాకిచ్చింది. వచ్చే నెల 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల మాడళ్ల ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్టు తాజాగా ప్రకటించింది. అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థలో వచ్చిన మార్పులు, ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ తీవ్ర ఆటుపోటులకు గురికావడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని బీఎండబ్ల్యూ గ్రూపు ఇండియా ప్రెసిడెంట్, సీఈవో విక్రమ్ పవాహ్ తెలిపారు.ప్రస్తుతం సంస్థ రూ.46.9 లక్షలు మొదలుకొని రూ.2.6 కోట్ల లోపు ధర కలిగిన మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది. ప్రస్తుత పండుగ సీజన్‌లో మరిన్ని నూతన మాడళ్లను దేశీయ మార్కెట్లోకి విడుదల చేయనున్నట్టు ఆయన ప్రకటించారు.

# మళ్లీ బర్నీ సే ఆజాదీ

HDFC MUTUAL FUND

దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ 'బర్నీ సే ఆజాదీ' 5వ ఎడిషన్‌ను ప్రారంభించింది. 5వ ఎడిషన్‌ను ప్రారంభించిన హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్‌ముంబై, దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ 'బర్నీ సే ఆజాదీ' 5వ ఎడిషన్‌ను ప్రారంభించింది. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛే లక్ష్యంగా ఈ ప్రతిష్ఠాత్మక ప్రచార కార్యక్రమాన్ని సంస్థ కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.కాగా, సంప్రదాయ పొదుపు పద్ధతులను దాటి కొత్త పెట్టుబడుల వైపు మహిళలను ప్రోత్సహించడమే దీని ఉద్దేశమని గురువారం ఓ ప్రకటనలో హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎండీ, సీఈవో నవ్‌నీత్ మున్నట్ తెలిపారు. ఇక ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా తీసుకెళ్లడంలో భాగంగా అన్ని రాష్ట్రాల్లో వీధి నాటకాలను ప్రదర్శించనున్నట్టు చెప్పారు

# అగ్నివీర్లకు తక్కువ వడ్డీకే రుణాల



దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)..79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అగ్నివీర్లకు ప్రత్యేక వ్యక్తిగత రుణ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)..79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అగ్నివీర్లకు ప్రత్యేక వ్యక్తిగత రుణ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కీం కింద తక్కువ వడ్డీకే రూ.4 లక్షల వరకు వ్యక్తిగత రుణం తీసుకోవచ్చును. ఈ రుణాలపై ప్రాసెసింగ్ ఫీజును పూర్తిగా ఎత్తివేసిన బ్యాంక్.. 10.50 శాతం వార్షిక వడ్డీకి రుణాలు మంజూరు చేయనున్నట్టు బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు.అగ్నిపథ్ స్కీం ముగిసేలోగా తిరిగి చెల్లింపులు జరిపేవిధంగా స్కీంను తీర్చిదిద్దింది. సెప్టెంబర్ 30లోపు తీసుకునే రుణాలకు ఈ వడ్డీరేటు వర్తించనున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వల్పకాలం అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ ప్రొగ్రాం కింద వీరిని నియమించుకున్నది.

# గుడ్ న్యూస్ చెప్పిన కాగ్నిజెంట్.. 80 శాతం మంది ఉద్యోగులకు జీతాల పెంపు




ప్రముఖ ఐటీ సేవల కంపెనీ కాగ్నిజెంటతమ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 80 శాతం మంది అర్హులైన ఉద్యోగులకు వేతనాలు పెంచనున్నట్లు ) ప్రకటించింది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వంటి కారణాలతో ఖర్చు తగ్గింపులో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా ఐటీ సంస్థలు తమ ఉద్యోగులను లేఆఫ్స్ ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఐటీ ఉద్యోగుల్లో లేఆఫ్స్ గుబులు నెలకొంది. ఇలాంటి సమయంలో ప్రముఖ ఐటీ సేవల కంపెనీ కాగ్నిజెంట తమ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 80 శాతం మంది అర్హులైన ఉద్యోగులకు వేతనాలు పెంచనున్నట్లు) ప్రకటించింది.రెండో త్రైమాసిక ఆదాయాలపై ప్రకటన సందర్భంగా సంస్థ గురువారం ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రతిభ ఆధారంగా 80 శాతం అర్హులైన ఉద్యోగులకు జీతాలు పెంచుతున్నట్లు పేర్కొంది. ఈ పెంపు నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని గురువారం ప్రకటించింది. ఈ జీతాల పెంపు సీనియర్ అసోసియేట్ స్థాయి హోదా వరకూ ఉంటుందని తెలిపింది. అయితే, ఎంత మొత్తంలో హైక్ ఉంటుందన్నది మాత్రం వెల్లడించలేదు. ఉద్యోగి పనితీరు, వచ్చిన రేటింగ్ ఆధారంగా నిర్ణయించనున్నట్లు స్పష్టం చేసింది.

# వాణిజ్య లోటు పైపైకి.. గత నెల 8 నెలల గరిష్ఠానికి చేరిక

**జూలైలో 27.35 బిలియన్ డాలర్లుగా నమోదు**

**దేశ దిగుమతుల్లో ఎగుమతులు**

**దాదాపు సగానికి పరిమితం**

**తాజా అధికారిక గణాంకాల్లో వెల్లడి**




దేశంలో ఎగుమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసానికి సూచికగా ఉండే వాణిజ్య లోటు గత నెలలో ఏకంగా 8 నెలల గరిష్ఠాన్ని తాకింది. గురువారం విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారిక గణాంకాల ప్రకారం జూలైలో భారత వాణిజ్య లోటు 27.35 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గత ఏడాది నవంబర్ తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. న్యూఢిల్లీ, ఆగస్టు 14: దేశంలో ఎగుమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసానికి సూచికగా ఉండే వాణిజ్య లోటు గత నెలలో ఏకంగా 8 నెలల గరిష్ఠాన్ని తాకింది. గురువారం విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారిక గణాంకాల ప్రకారం జూలైలో భారత వాణిజ్య లోటు 27.35 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గత ఏడాది నవంబర్ తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. నాడు 31.77 బిలియన్ డాలర్లుగా వాణిజ్య లోటు ఉన్నది. జూలైలో దేశంలోకి ఆయా దేశాల నుంచి వచ్చిన దిగుమతుల్లో.. మన దేశం నుంచి వివిధ దేశాలకు వెళ్లిన ఎగుమతులు దాదాపు సగానికే పరిమితమయ్యాయి మరి.

**ఇదీ సంగతి..**

దేశీయ ఎగుమతులు గత నెలలో 37.24 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దీంతో గతంతో పోల్చితే 7.29 శాతం వృద్ధి కనిపిస్తున్నది. నిజానికి అంతకుముందు రెండు నెలలూ ఎగుమతులు పడిపోయాయి. అయితే జూలైలో పుంజుకున్నాయి. మరోవైపు దేశంలోకి దిగుమతుల విలువ 64.59 బిలియన్ డాలర్లుగా ఉన్నది. మునుపటితో చూస్తే 8.6 శాతం పెరిగింది. అందుకే వాణిజ్య లోటు ఇంతలా ఎగిసిందని మార్కెట్ నిపుణులు ప్రస్తుత పరిస్థితిని విశ్లేషిస్తున్నారు. కాగా, దేశంలో అన్ని రకాల వస్తూత్పత్తుల తయారీ పెరిగితే.. దిగుమతుల్ని తగ్గించుకోవచ్చని, తద్వారా విదేశీ మారకపు నిల్వలను కాపాడుకోవచ్చని అంటున్నారు. అలాగే ప్రస్తుతం అమెరికా టారిఫ్‌ల దృష్ట్యా ఆయా దేశాలకు ఎగుమతుల్ని పెంచుకోవడానికున్న అవకాశాలను అన్వేషించాలని కూడా కేంద్ర ప్రభుత్వానికి వారు సూచిస్తున్నారు. ఫలితంగా వాణిజ్య లోటును కట్టడి చేయవచ్చని, డాలర్ల రాకనూ పెంచుకోవచ్చని సలహా ఇస్తున్నారు.


**ఏప్రిల్-జూలైలో..**

ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి 4 నెలల్లో (ఏప్రిల్-జూలై) దేశ ఎగుమతులు 3.07 శాతం పెరిగి 149.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అయితే ఇదే సమయంలో దిగుమతులు 5.36 శాతం ఎగిసి 244.01 బిలియన్ డాలర్లుగా నమోదు కావడం గమనార్హం. దీంతో వాణిజ్య లోటు 94.81 బిలియన్ డాలర్లుగా ఉన్నది. కాగా, దేశ ఎగుమతుల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ భరత్‌వాల్ అన్నారు.

**అమెరికాతో ఇలా..**

ఈ జూలైలో అమెరికాకు భారత్ నుంచి వెళ్లిన ఎగుమతుల్లో 19.94 శాతం వృద్ధి కనిపిస్తున్నది. గత నెల అగ్రరాజ్యానికి 8.01 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అలాగే అమెరికా నుంచి మన దేశానికి దిగుమతులు 13.78 శాతం పెరిగి 4.55 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూలైలో అమెరికాకు భారత ఎగుమతులు 21.64 శాతం పెరిగి 33.53 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అమెరికా నుంచి దిగుమతులు 12.33 శాతం ఎక్కువై 17.41 బిలియన్ డాలర్లకు చేరాయి. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం మొదలు (ఏప్రిల్ నుంచి) అమెరికాకు భారత ఎగుమతులు నెలనెలా పెరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ నెల (ఆగస్టు) నుంచి పడిపోవచ్చన్న అంచనాలున్నాయి. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై ట్రంప్ విధించిన సుంకాలే ఇందుకు కారణం. సెప్టెంబర్‌లో ఇవి మరింతగా క్షీణించే అవకాశాలూ కనిపిస్తున్నాయి. 50 శాతం టారిఫ్‌ల ప్రభావం ఉండనున్నది. దీంతో ఈ నెలాఖర్లో ఇరు దేశాల మధ్య జరిగే ఆరో విడుత వాణిజ్య చర్చలకు ప్రాధాన్యం ఏర్పడుతున్నది. చర్చలు ఫలిస్తే సుంకాల భారం తగ్గే అవకాశాలున్నాయి.

# ఫోన్‌పే, గూగుల్ పే వాడే వారికి అలెర్ట్.. ఇకపై అలా డబ్బులు పంపలేరు..! యూపీఐలో ఈ ఫీచర్ ఇక కనిపించదు..!




ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి యూపీఐ ఆధారిత ఆన్‌లైన్ లావాదేవీలు జరిపే వారికి అలెర్ట్. ఆన్‌లైన్ మోసాలను అడ్డుకోవడమే లక్ష్యంగా, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకున్నది. యూపీఐలో అత్యంత ప్రాచుర్యం పొందిన 'కలెక్ట్ రిక్వెస్ట్' ఫీచర్‌నుతొలగించబోతున్నది. ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి యూపీఐ ఆధారిత ఆన్‌లైన్ లావాదేవీలు జరిపే వారికి అలెర్ట్. ఆన్‌లైన్‌మోసాలను అడ్డుకోవడమే లక్ష్యంగా, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకీలక నిర్ణయం తీసుకున్నది. యూపీఐలో అత్యంత ప్రాచుర్యం పొందిన 'కలెక్ట్ రిక్వెస్ట్'ఫీచర్‌ను తొలగించబోతున్నది. ఈ ఏడాది అక్టోబర్ ఒకటి నుంచి ఈ ఫీచర్ అందుబాటులో ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి. వాస్తవానికి ఇప్పటి వరకు, స్నేహితులు, కుటుంబ సభ్యుల దగ్గర నుంచి డబ్బులు పొందే సందర్భంలో, మనం వారికి 'కలెక్ట్ రిక్వెస్ట్' పంపే వీలుండేది. ఇది ఒక రిమైండర్‌లా పనిచేస్తుంది. కానీ, అదే ఫీచర్‌ను సైబర్ మోసగాళ్లు దుర్వినియోగం చేస్తున్నారు. తాము అత్యవసర పరిస్థితుల్లో ఉన్నామంటూ నటిస్తూ.. నకిలీ పేర్లతో మనీ రిక్వెస్ట్ పంపిస్తున్నారు. చాలామంది ఆ రిక్వెస్ట్‌ని యాక్సెప్ట్ చేసి యూపీఐ పిన్‌ని ఎంటర్ చేయడం ద్వారా తమ డబ్బులను కోల్పోతున్నారు.గతంలో ఈ తరహా రిక్వెస్ట్‌లకు రూ.2వేల పరిమితిని ఎన్‌పీసీఐ విధించినా మోసాలు ఏమాత్రం ఆగడం లేదు. దాంతో వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ఫీచర్‌ను పూర్తిగా తొలగించాలనే నిర్ణయం తీసుకుంది. జూలై 29న విడుదల చేసిన తాజా సర్క్యులర్‌లో స్పష్టంగా పేర్కొంది. ఇకపై అక్టోబర్ ఒకటి తర్వాత ఎవరికైనా డబ్బులు పంపాలంటే.. మీరు అవతలి వ్యక్తి ఫోన్ నంబర్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. లేకపోతే క్యూఆర్ కోడ్‌నైనా స్కాన్ చేయాల్సింది. కలెక్ట్ రిక్వెస్ట్ వంటి ఆప్షన్ అందుబాటులో ఉండదు. దాంతో యూజర్లకు భద్రత ఉంటుందని ఎన్‌సీపీఐ భావిస్తున్నది. అయితే, ఈ రూల్‌ని వ్యక్తిగత యూజర్ల మధ్య లావాదేవీలకే పరిమితం కాగా.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, స్విగ్గీ, ఐఆర్‌సీటీసీ వంటి వ్యాపార సంస్థలు మాత్రం యధావిధిగా మనీ రిక్వెస్ట్‌లు పంపించవచ్చు. వినియోగదారులు ఆ రిక్వెస్ట్‌ను ఆమోదించి, తమ యూపీఐ పిన్‌ను ఎంటర్ చేసి చెల్లింపులు పూర్తి చేయవచ్చు. ఈ విషయంలో ఎలాంటి మార్పు ఉండదని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది.

# సాంకేతిక లోపం.. 1.21లక్షలకుపైగా కార్లను రీకాల్ చేయనున్న జాగ్వార్ ల్యాండ్ రోవర్..!




ా మోటార్స్ యాజమాన్యంలోని బ్రిటిష్ లగ్జరీ కార్ల కంపెనీ జాగ్వార్ ల్యాండ్ రోవంఅమెరికాలో 1.21 లక్షలకు పైగా వాహనాలను రీకాల్ చేయబోతోంది. కారు సస్పెన్షన్‌లో లోపమే ఇందు కారణమని తెలుస్తున్నది. ఈ రీకాల్‌లో రేంజ్ రోవర్, రేంజ్ రోవర్ స్పోర్ట్ వంటి మోడల్స్ ఉటాటా మోటార్స్ యాజమాన్యంలోని బ్రిటిష్ లగ్జరీ కార్ల కంపెనీ జాగ్వార్ ల్యాండ్ రోవర్ అమెరికాలో 1.21 లక్షలకు పైగా వాహనాలను రీకాల్ చేయబోతోంది. కారు సస్పెన్షన్‌లో లోపమే ఇందు కారణమని తెలుస్తున్నది. ఈ రీకాల్‌లో రేంజ్ రోవర్, రేంజ్ రోవర్ స్పోర్ట్ వంటి మోడల్స్ ఉన్నాయి. కంపెనీ సాంకేతిక నిపుణులు ఈ వాహనాలను తనిఖీ చేయనున్నారు. లోపాన్ని ఉచితంగానే సవరించనున్నారు. ఈ కార్ల ముందు భాగంలోని సస్పెన్షన్‌లోని అల్యూమినియం నకిల్స్ (ముందు చక్రాన్ని బ్రేక్ సిస్టమ్ ఇతర ముఖ్యమైన భాగాలకు అనుసంధానించేవి) సమస్య ఉందని యూఎస్ నేషనల్ హైవే ట్రాఫిక్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్ (%చీనూఊా%) తెలిపింది. లోపం కారణంగా ఆయా భాగాలు విరిగిపోవచ్చని.. వాహనం వేగంలో ఉన్న సమయంలో తీవ్రమైన ప్రమాదానికి కారణమవుతుందని పేర్కొంది. యూఎస్ హైవే ట్రాఫిక్ సేఫ్టీ అడ్మినిస్ట్రేటివ్ జూన్‌లో దర్యాప్తు ప్రారంభించిన తర్వాత రీకాల్ చేయనున్నారు.ఇందులో దాదాపు 91,856 వాహనాల్లో ఫ్రంట్ స్టీరింగ్ నకిల్స్ విరిగిపోయినట్లు ఫిర్యాదులు వచ్చాయి. జాగ్వార్ ల్యాండ్ రోవర్ అమ్మకాలు తగ్గడం, యూఎస్ సుంకాలకారణంగాఇప్ప టికేఒత్తిడిలోఉన్న సమయంలో ఈ రీకాల్ జరుగుతున్నది. ఇటీవల, టాటా మోటార్స్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రూ.4,003 కోట్ల లాభాన్ని ప్రకటించింది. ఇది గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.10,587 కోట్ల కంటే 62.2 శాతం తక్కువ. తక్కువ అమ్మకాలు, యూఎస్ టారిఫ్‌ల కారణంగాలాభాలు తగ్గడమే దీనికి కారణమని కంపెనీ పేర్కొంది. గత త్రైమాసికంలో ఆదాయం సంవత్సరానికి 9.2 శాతం తగ్గి 6.6 బిలియన్ పౌండ్లకు చేరుకుంది. టారిఫ్‌లు, హోల్‌సేల్ వాల్యూమ్ తగ్గడం, పాత జాగ్వార్ మోడళ్లను క్రమంగా నిలిపివేయాలనే ప్రణాళికలు ఈ తగ్గుదలకు కారణమని కంపెనీ పేర్కొంటున్నది. ఇదిలా ఉండగా.. త్వరలో కంపెనీలో నాయకత్వం మారబోతున్నది. ఈ ఏడాది నవంబర్ 17 నుంచి పీబీ బాలాజీ జేఎల్‌ఆర్ కొత్త సీఈవోగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# రెండేళ్ల కనిష్టానికి చేరిన టోకు ధరల ద్రవ్యోల్బణం..!



జులైలో టోకు ధరల సూచిత ఆధారిత ద్రవ్యోల్బణం రేటు (-)0.58 శాతానికి చేరుకుంది. గురువారం ప్రభుత్వం విడుదల గణాంకాలు పేర్కొన్నాయి. జులైలో టోకు ద్రవ్యోల్బణం రేటు రెండేళ్ల కనిష్ట స్థాయి చేరుకున్నది. జులైలో టోకు ధరల సూచిత ఆధారిత ద్రవ్యోల్బణం రేటు (-)0.58 శాతానికి చేరుకుంది. గురువారం ప్రభుత్వం విడుదల గణాంకాలు పేర్కొన్నాయి. జులైలో టోకు ద్రవ్యోల్బణం రేటు రెండేళ్ల కనిష్ట స్థాయి చేరుకున్నది. ఆహార వస్తువులు, ఖనిజ నూనెలు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, లోహాల తయారీ మొదలైన వాటి ధరలు తగ్గడం వల్ల ద్రవ్యోల్బణం ప్రతికూల రేటుకు కారణమని పరిశ్రమల శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. జూన్‌లో టోకు ద్రవ్యోల్బణం 20 నెలల కనిష్ట స్థాయి -0.13శాతానికి పడిపోయిన విషయం తెలిసిందే. మేలో టోకు ధరల సూచిక14 నెలల కనిష్ట స్థాయి 0.39శాతానికి తగ్గింది. టోకు ధరల సూచిక టోకు వ్యాపారులు కంపెనీలకు విక్రయించే వస్తువుల ధరల్లో మార్పులను కొలుస్తుంది. వినియోగదారుల ధరల సూచిక (%జూ×%) వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువులు, సేవల ధరలను ట్రాక్ చేస్తుంది. జూలైలో వరుసగా రెండవ నెల కూడా టోకు ధరల ద్రవ్యోల్బణంప్రతికూలంగానే ఉన్నది.ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. ఆహార వస్తువులు, ఇంధన ధరలు తగ్గాయి. అయితే, తయారీ వస్తువుల ధరలు పెరిగాయి. జూన్‌లో టోకు ధరల సూచిక ఆధారిత ద్రవ్యోల్బణం (-) 0.13 శాతంగా ఉండగా.. గత ఏడాది జూలైలో ఇది 2.10 శాతంగా నమోదైంది. జూలై 2025లో ద్రవ్యోల్బణం ప్రతికూల రేటుకు ప్రధానంగా ఆహార వస్తువులు, ఖనిజ నూనెలు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, ప్రాథమిక లోహాల ధరలు తగ్గడం కారణమని పరిశ్రమ మంత్రిత్వశాఖ పేర్కొంది. టోకు ధరల సూచిక డేటా ప్రకారం. జూలైలో ఆహార వస్తువులు 6.29 శాతం తగ్గాయి. జూన్‌లో ఇది 3.75 శాతం తగ్గింది. ఈ కాలంలో కూరగాయల ధరలలో భారీ తగ్గుదల కనిపించింది. కూరగాయలలో ప్రతి ద్రవ్యోల్బణం జూలైలో 28.96 శాతం ఉండగా, జూన్‌లో ఇది 22.65 శాతంగా ఉంది. తయారీ ఉత్పత్తుల్లో ద్రవ్యోల్బణం జూలైలో 2.05 శాతంగా.. గత నెలలో ఇది 1.97 శాతంగా ఉన్నది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం జూన్‌లో 2.65శాతం నుంచి జులైలో 2.43శాతం ప్రతికూల ద్రవ్యోల్బణం నమోదవగా.. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్న ఆర్‌బీఐ ఆగస్టు తొలి వారంలో వడ్డీ రేట్లను 5.5శాతంగానే కొనసాగించిన విషయం తెలిసిందే.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 16 - 08 - 2025



# కూలీ వచ్చేది ఆ ఓటీటీలోనే.. ఎన్ని కోట్లకు దక్కించుకున్నారంటే?

రజనీకాంత్ హీరోగా నటించిన కూలీ సినిమాకు భారీగా ప్రమోషన్లు చేశారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నాగార్జున తొలిసారి విలన్‌గా నటించడం.. ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషించడంతో ఈ మల్టీస్టారర్ మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుందని అంతా ఊహించారు. కానీ అందరి అంచనాలు తలకిందులయ్యాయి. ఆగస్టు 14న విడుదలైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వస్తోంది.

ఓటీటీ వివరాలు

ఇకపోతే ఈ సినిమా డిజటల్ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకుంది. దాదాపు రూ.120 కోట్లకు ఈ హక్కుల్ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. థియేటర్లో రిలీజైన ఎనిమిది వారాల తర్వాతే కూలీ ఓటీటీలోకి రానుంది. అయితే సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకుందంటే మాత్రం ఇంకా ముందే ఓటీటీలోకి వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు.

# ప్రశాంత్ వర్మ క్రేజీ ప్లాన్.. ఈ అమ్మడితో సూపర్ ఉమెన్ సినిమా



ప్రశాంత్ వర్మ.. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ పేరు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కువగా వినిపిస్తుంది. ఈ యంగ్ డైరెక్టర్ తెరకెక్కించే సినిమాలకు మంచి క్రేజ్ ఉంది. అ అనే సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు ప్రశాంత్ వర్మ. డిఫరెంట్ కంటెంట్ తో సినిమాలు తెరకెక్కిస్తూ హిట్స్ అందుకుంటున్నాడు ఈ కుర్రదర్శకుడు. అ సినిమా తర్వాత రాజశేఖర్ హీరోగా కల్కి అనే సినిమా తెరకెక్కించాడు. కానీ ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అలాగే 2021లో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాతో హిట్ అందుకున్నాడు. ఈ సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా రాణించిన తేజ హీరోగా మారి ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇక తమన్నా ప్రధాన పాత్రలో దట్ ఈజ్ మహాలక్ష్మీ అనే సినిమా చేశాడు. కానీ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాలేదు.

ఇక ఈ ఏడాది హనుమాన్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నాడు. చిన్న సినిమాగా ఎలాంటి అంచనాలను లేకుండా వచ్చిన హనుమాన్ సినిమా ఏకంగా మూడు వందల కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాతో తేజ సజ్జ కూడా మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. హనుమంతుడి నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించాడు ప్రశాంత్ వర్మ. ఇక ఇప్పుడు జై హనుమాన్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జై హనుమాన్ సినిమాతో హనుమంతుడి పాత్రలో కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటిస్తున్నాడు. ఇటీవలే ఆయనకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ పేరుతో మరికొన్ని సినిమాలను కూడా తెరకెక్కించనున్నాడు ఈ యంగ్ డైరెక్టర్. కాగా వాటిలో ఓ సూపర్ ఉమెన్ సినిమా కూడా ఉండనుంది. ఆ సినిమాలో హీరోయిన్ గా ఓ హాట్ బ్యూటీ నటిస్తుంది. ఆమె పేరు జ్ఞానేశ్వరి . ఈ అమ్మడు మిస్టర్ అండ్ మిస్, ఏమి సేతుర లింగ, మంత్ ఆఫ్ మధు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడిని ప్రధాన పాత్రలో పెట్టి ప్రశాంత్ వర్మ ఓ సూపర్ ఉమెన్ సినిమా చేస్తున్నాడు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్నీ తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఈ హాట్ బ్యూటీ ఫోటోలకుకుర్రకారు ఫిదా అవుతున్నారు.

# కిక్కిచ్చిన ఇస్మార్ట్ బ్యూటీ డ్యాన్స్‌తోను ఇరగదీసిందిగా!



తెలుగు ఇండస్ట్రీలో తనదైన అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకున్న నభా నటేష్ ప్రస్తుతం మళ్లీ హీరోయిన్‌గా బిజీ అవ్వాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. 2018లో సుధీర్ బాబు సరసన నటించిన 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన నభా, ఆ సినిమాతో ఆశించినంత గుర్తింపు పొందలేకపోయినా 'ఇస్మార్ట్ శంకర్' ద్వారా తెలుగులో స్టార్‌డమ్ దక్కించుకుంది. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ మాస్ ఎంటర్టైనర్‌లో నభా గ్లామర్ షోతో పాటు నటనలోనూ మెరిసింది. ఆ తర్వాత 'డిస్కో రాజా', 'అడుగో', 'సోలో బ్రతుకే సో బెటర్', 'అల్లుడు అదుర్స్', 'మ్యాస్ట్రో' వంటి సినిమాల్లో నటించినా%ి% అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. ఈ సమయంలోనే ఈ అమ్మడు రోడ్డు ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ చెప్పాల్సి వచ్చింది. అయితే ఇప్పుడామె పూర్తిగా కోలుకొని మళ్లీ కెరీర్‌ను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు నిఖిల్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తోంది. కానీ ప్రస్తుతం ఆ సినిమా తప్ప నభా చేతిలో కొత్త ప్రాజెక్ట్ లేదు. ఇటీవల నభా తన యాక్సిడెంట్, ఫిట్‌నెస్ జర్నీ గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. "యాక్సిడెంట్ తర్వాత వర్కౌట్స్ చేయడం నా జీవితంలో ఒక భాగంగా మారిపోయింది. ఆ సమయంలోనే నా శరీరంపై మరింత అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్సైజ్‌లు, స్విమ్మింగ్, డ్యాన్సింగ్‌లో చాలా ఎంజాయ్ చేస్తున్నాను. యాక్సిడెంట్‌కి ముందు హీరోయిన్‌ని కాబట్టి ఏదోలా వర్కౌట్స్ చేసేదాన్ని. కానీ ఇప్పుడు ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల నా ఆలోచన పూర్తిగా మారిపోయింది" అని తెలిపింది.

ఇప్పటికే సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫొటోషూట్‌లతో రచ్చ చేస్తున్న నభా, మళ్లీ దర్శక నిర్మాతల దృష్టిలో పడేందుకు తీవ్రంగా కష్టపడుతోందనే చెప్పాలి. తాజాగా నభా నటేష్ తన ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసింది. ఇందులో బ్లాక్ డ్రెస్ ధరించి కేక పెట్టించే విధంగా కనిపించి అలరించింది. మళ్లీ ఈ వీడియోని రీ పోస్ట్ చేశాను.. ఎందుకంటే ఈ రోజు కూలీ డే అంటూ కామెంట్ పెట్టింది. వీడియోలో నభా తన లుక్‌తోనే కాకుండా డ్యాన్స్‌తోను మైమరిపించింది అని చెప్పాలి.



# 'సితారే జమీన్ పర్' మూవీ ఆఫర్.. రెండు రోజులు మాత్రమే

బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. యూట్యూబ్‌లో రన్ అవుతున్న ఈ సినిమాను చూడాలంటూ రూ. 100 చెల్లించాల్సి ఉంది. పే-పర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం రెంట్ తాజాగా తగ్గించారు. థియేటర్‌లో ప్రదర్శన అనంతరం నేరుగా యూట్యూబ్‌లోనే ఈ మూవీని ఆయన విడుదల చేశారు. హిందీతో పాటు తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం వంటి భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉంది. ఇండిపెండెన్స్ డే కానుకగా సితారే జమీన్ పర్ సినిమాను కేవలం రూ. 50లకే చూడొచ్చని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ చిత్రాన్ని చూడాలని ఆసక్తి ఉంటే యూట్యూబ్‌లో కేవలం రూ. 50 చెల్లిస్తే సరిపోతుంది. అయితే, ఈ ఆఫర్ కేవలం ఆగష్టు 15 నుంచి 17 వరకు మాత్రమే ఉంటుంది. ఇదే విషయాన్ని చెబుతూ ఆమిర్ ఖాన్ ఒక వీడియో విడుదల చేశారు. ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ కామెడీ డ్రామా మూవీ జూన్ 20న థియేటర్లలో విడుదలై మంచి విజయం సాధించింది. ఈ చిత్రం గురించి మహేశ్‌బాబు ప్రశంసలు కురిపించారు. సితారే జమీన్ పర్ అందరి మనసులు దోచుకుంటోందని ఆయన అన్నారు. ఈ మూవీ మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది. అలాగే చప్పట్లు కొట్టేలా చేస్తుందని చెప్పారు. ఈ సినిమా చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారని ఆయన అన్నారు. సితారే జమీన్ పర్ మూవీలో ఆమిర్ ఖాన్, జెనీలియా జంటగా నటించారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించగా ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ నిర్మించారు. ఈ చిత్రంలో ఆరోష్ దత్తా, గోపీకృష్ణ వర్మ, సంవిత్ దేశాయ్, వేదాంత్ శర్మ, ఆయుష్ భన్సాలీ, ఆశిష్ పెండ్సే, రిషి షహానీ, రిషబ్‌జైన్ , నమన్ మిశ్రా, సిమ్రాన్ మంగేష్కర్ వంటి వారు కీలకపాత్రల్లో నటించారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332